ప్రజాశక్తి
సోమవారం 1 జనవరి 2024
8 పేజీలు


ఎన్‌టిఆర్


కృష్ణా



సరి'కొత్త' ఆశలతో...



కోటి ఆశలు, సరికొత్త ఆలోచనలతో జిల్లా వాసులు ఆదివారం రాత్రి నూతన ఆంగ్ల సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. చిన్నాపెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్నారు. విభిన్న రకాల కేక్‌లు కట్ చేశారు. గడిచిన ఏడాది కష్టాలు, నష్టాల నుంచి బయటపడతామనే కోటి ఆశలతో 2024 నూతన సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తమ సమస్యల పరిష్కరిస్తుందని రైతులు, కార్మికులు ఆశిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధం అవుతుండటంతో మరోపక్క రాజకీయ వేడి మొదలైంది.

- తుపాను పరిహారం కోసం రైతుల ఎదురుచూపులు
- కనీస వేతనం కోసం ఉద్యోగులు, కార్మికుల ఆందోళనలు
- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వేడి

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

గతేడాది వర్షాభావంతో, మిచౌంగ్ తుపానుతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. డిసెంబర్ మొదటి వారంలో ఏర్పడిన తుపానుకు కృష్ణాజిల్లాలో 83,462 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. వ్యవసాయ పంటలకు రూ.141.56 కోట్లు, ఉద్యానవన పంటలకు రూ.1.20 కోట్లు రైతులకు ఇన్‌పుడ్ సబ్సీడీ ఇవ్వాల్సి ఉంది. నూతన సంవత్సరం ప్రారంభంలోనే ఇన్‌పుడ్ సబ్సిడీ విడుదల చేసి నష్టపోయిన తమకు ఊరట ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని, గ్రాడ్యూటీ చెల్లించాలని డిమాండ్ చేస్తూ కృష్ణాజిల్లాలోని ఎనిమిది ఐసిడిఎస్ అంగన్‌వాడీ ప్రాజెక్టుల పరిధిలో 1,707 అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న 3,414 అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు 20 రోజులుగా సమ్మె చేస్తున్నారు. మినిమమ్ టైం స్కేల్ (ఎంటిఎస్) అమలు చేయాలని, రెగ్యులర్ చేయాలని కోరుతూ సమగ్రశిక్షలో పనిచేస్తున్న వందలాది మంది కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గత కొన్ని రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ కృష్ణాజిల్లాలోని నాలుగు మున్సిపాల్టీల్లో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న 1500 మంది కార్మికులు ఆందోళన బాట పట్టారు. ఈ నూతన సంవత్సరంలోనైనా ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తుందని ఆశిస్తున్నారు.

కృష్ణాజిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రణాళికలు రూపొందించారు. తాగునీటికి సంబంధించి జలజీవన్ మిషన్ ప్రాజెక్టులు, సాగు నీటి అవసరాలను తీర్చేందుకు డెల్టా ఆధునీకరణ, ప్రకాశం బ్యారేజీకి దిగువన మోపిదేవి మండలం బండికోళ్లలంక, పెనమలూరు మండలం చోడవరం వద్ద మరో రెండు బ్యారేజీల నిర్మాణాలకు వేల కోట్లతో ప్రణాళికలు రూపొందించారు. ఎన్నికల ఏడాదిగా 2024లో ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

మరో మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలోనే రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. గత ఎన్నికల్లో జిల్లాల్లోని (మిగతా 6లో)





ఆదివారం రాత్రి విజయవాడలో నూతన సంవత్స వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ హోటళ్లలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా స్వీటు షాపులు, బట్టలు, పూల దుకాణాలు, వైన్ షాపులు కిటకిటలాడాయి.

సమ్మె విచ్ఛిన్నానికి కుట్ర

- పోటీ కార్మికులతో పని
- కొండపల్లిలో అడ్డుకున్న మున్సిపల్ కార్మికులు
- పోలీసుల అక్రమ అరెస్టులు
- సమ్మె శిబిరం కూల్చివేత
- కార్మికురాలికి, సిఐటియు నేతకు అస్వస్థత



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె విచ్ఛిన్నానికి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. పోటీ కార్మికులను పనిలోకి దించుతుంది. కొండపల్లి మున్సిపాలిటీల్లో పోటీ కార్మికులతో పనులు చేయించేందుకు ప్రయత్నించగా అడ్డుకున్న కార్మికులను, సిఐటియు నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారానికి ఆరో రోజుకు చేరుకుంది. కొండపల్లి మున్సిపాలిటీలో 50 మంది పోటీ కార్మికులను వాహనాల్లో తరలించి పారిశుధ్య పనులు చేయించేందుకు మున్సిపల్ అధికారులు, పోలీసులు ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. దీనిని అడ్డుకున్న 60 మంది మున్సిపల్ కార్మికులను, సిఐటియు నేతలను బలవంతంగా అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం, జి.కొండూరు పోలీస్‌స్టేషన్లకు తరలించారు. పోలీసులు (మిగతా 6లో)


సొమ్మసిల్లి పడిపోయిన కార్మికురాలు


మహేష్‌ను పరామర్శిస్తున్న డివి కృష్ణ

మత్స్య సంపద అభివృద్ధికి చర్యలు

డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ నాగరాజ

ప్రజాశక్తి-విజయవాడ

మత్స్య సంపద అభివృద్ధి, వాటి వినియోగం పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఎ.నాగరాజ తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా మత్స్య సహకార సొసైటీలు, ఫిషర్‌మెన్స్‌ను గుర్తించి, వారికి మార్కెట్ సదుపాయం కల్పించి, తద్వారా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫిష్ ఆంధ్ర-ఫిట్ ఆంధ్ర 'చేపలు తినండి...ఆరోగ్యంగా ఉండండి' అనే నినాదంతో ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లాలో మత్స్యసంపద అభివృద్ధి, వ్యాపారం,






వినియోగం, ప్రభుత్వ చర్యలు తదితర అంశాలను నాగరాజు 'ప్రజాశక్తి'కి వివరించారు.

ప్రశ్న : 'ఫిష్ ఆంధ్రా' స్కీమ్ ఉద్దేశాన్ని వివరించగలరు?

మంచి పోషక విలువలు కల్గిన చేప వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం వివిధ రూపాల్లో కార్యక్రమాలను చేపట్టింది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న మత్స్య సంపదలో రాష్ట్ర తలసరి వినియోగం 8 నుంచి 25 కిలోల వరకు పెంచాలన్న ఉద్దేశంతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫిష్ ఆంధ్ర పథకం ద్వారా ప్రోత్సహిస్తున్నారు. దీనిలో భాగంగానే ఔత్సాహిక వ్యాపారులకు సబ్సిడీల రూపంలో రుణ సదుపాయం కల్పించడం, మార్కెట్ వనరులను చూపించడం, (మిగతా 6లో)

విజయవాడలో సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీలు



వార్తలు లోపలి పేజీల్లో

కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

ఆటపాటలతో నిరసన

బిసిలకు రెండు స్థానాలు కేటాయించాలి

ప్రజాశక్తి - మైలవరం : జిల్లా పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2 స్థానాలను బిసిలకు కేటాయించాలని రాష్ట్ర బిసి సంఘం ఉపాధ్యక్షులు ఈతాకుల జగదీష్ ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సిఎం జగన్ రాష్ట్రంలో బిసిలకు సమన్యాయ విషయంలో 2019 ఎలక్షన్లో కంటే 2024లో ఎక్కువ సీట్లు కేటాయిస్తానని చెప్పకనే చెప్పారన్నారు. మైలవరం నియోజకవర్గం ఒసిలకే పరిమితమైందని మైలవరం నియోజకవర్గంలో బిసిలు ఎక్కువ శాతం ఉన్నారని 2024 ఎన్నికల్లో మైలవరాన్ని బిసిలకు కేటాయించాలని కోరారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జాహీదాకు పితృ వియోగం



ప్రజాశక్తి - కంచికచర్ల : ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ జాహిద తండ్రి షేక్ బాజీ 50 ఆదివారం అనారోగ్యంతో కంచికచర్లలో ఇంటి వద్ద మృతి చెందారు. ఆయనకు ఇద్దరు పిల్లలు జాహిదా, బాషా, విద్యార్థి ఉద్యమంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. జాహీదా యస్‌యఫ్‌ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఉన్నారు. బాజీ మృతదేహాన్ని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కష్ణపూల మాల వేసి నివాళులర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అశోక్, ప్రసన్నకుమార్, ఎన్టీఆర్ జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్షులు గోపి నాయక్, నాయకులు సోమేశ్వరరావు గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షుడు బెజ్జం భూషణం ఇతర ప్రజాసంఘాల నాయకులు మాధవ్, గోపి, రాము, తదితరులు మతదేహానికి నివాళులర్పించారు.

యుటిఎఫ్ కేలండర్, డైరీ ఆవిష్కరణ



ప్రజాశక్తి - జగ్గయ్యపేట: 2024 నూతన సంవత్సరపు యుటిఎఫ్ కేలండర్, డైరీని జగ్గయ్యపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటి ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు యం.కృష్ణయ్య, జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావు, సహాధ్యక్షులు వి.వి.సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.వి.సత్యనారాయణ, టి.జయసుధ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అల్లిక నరసింహారావు, మండల కార్యవర్గ సభ్యులు జి.వి.టి.రాజశేఖర్, ఎమ్‌డి.మునీర్ బాషా, ఎం.పరమేశ్వర రావు, డి.రత్న ప్రసాద్, ఎం.డి.ఎస్.బాషా పాల్గొన్నారు.

ఉమ్మడి మేనిఫెస్టో సిద్ధం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్రం తెలుగుదేశం – జనసేన ప్రభుత్వంతోనే పేదల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తాయని, ఆ దిశగానే అభివద్ధి–సంక్షేమం మేళవింపుగా కూటమి ఉమ్మడి మేనిఫెస్టో సిద్ధమవుతోందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని 13వ వార్డు, 18వ వార్డులలో పాతపేట గడ్డలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు. ఇంటింటికి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, పున్నా ఉపేంద్ర, తుమ్మడపు నాగరాజు పాల్గొన్నారు.

భవానీపురం సిఐ శుభాకాంక్షలు



ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పోలీస్‌స్టేషన్ ప్రజలకు సిఐ వి. కృష్ణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో మీ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని తాము సైతం కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. భవానీపురం ప్రాంత వాసులకు ఏ సమస్య వచ్చినా పోలీస్ స్టేషన్ అందుబాటులోనే ఉంటుందని తెలిపారు.

తిరువూరు శ్రీనిధి స్కూల్ విద్యార్థులు 2024 సంవత్సరానికి స్వాగతం చెప్తూ అక్షర రూపంలో కూర్చొని చూపర్లను ఆకర్షించారు.



తిరువూరు

సెలవు రోజూ అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి - విజయవాడ : అంగన్‌వాడీల సమ్మె ఆదివారం నాటికి 20వ రోజుకు చేరింది. అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలతో ఆట–పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు మద్దతు తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు టి.గజలక్ష్మి అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని విరమించేది లేదని స్పష్టం చేశారు. లక్షలాది మందిగా ఉన్న ఉద్యోగ, కార్మికుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ మాట్లాడుతూ, ...సత్వరమే అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృత రూపం దాలిస్తే జరగబోయే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తోందని హెచ్చరించారు. బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మంత్రులు ఏమి చేస్తున్నారని, ఇదేనా మహిళలను ఉద్ధరించడం అంటే అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పశ్చిమ సిటీ అధ్యక్షులు ఇవి నారాయణ, సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, కార్యదర్శి ఎంవి.సుధాకర్, యూనియన్ నాయకులు జయనీరత్నకుమారి, బి.యల్లారాణి, ఎ.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తిరువూరులో ఆది వారం భారీ ప్రదర్శన చేశారు. సుందరయ్య విజ్ఞానకేంద్రం నుండి మెయిన్ రోడ్డు మీదగా తహశీల్దార్ కార్యాలయం వరకు సిఐటియు జెండాలు చేతబూని ప్రదర్శన నిర్వహించారు. 20 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం నిరవధికంగా సమ్మె చేస్తు న్నా ప్రభుత్వం మొండి వైఖరితో వ్యహరిస్తు తమను ఇబ్బందులకు గురి చేస్తోందని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు అధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఆకుల రవి, పి.పద్మావతి, ఉషా, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ అంగన్వాడీ సమ్మె 20వ రోజు కొనసాగుతోంది. ఆదివారం రిలే నిరాహార దీక్షలను ఎన్టీఆర్ జిల్లా శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ ఎ.కమల ప్రారంభించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ నిన్న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మంత్రుల నివాసాలు ఇల్లు ముట్టడి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే జనవరి 3న అన్ని జిల్లా కలెక్టరేట్లు ముట్టడిస్తాం అప్పటికి పరిష్కరించకపోతే చలో విజయవాడ వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేదాకా అక్కడే కూర్చుంటామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సోమేశ్వరం జి.గోపినాయక్, కర్రి వెంకటేశ్వరరావు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నందిగామ ప్రాజెక్టు కార్యదర్శి కొల్లి సరళ, వెంకట్రావమ్మ, వేణు, ఖాచ్యయిని, రాణి, విజయ, దుర్గ, వాసవి తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ఆదివారం 20వ రోజు కూడా కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్.సుధాకర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జి.కొండూరు మండల కార్యదర్శి బాలకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు శారద, పుష్ప కుమారి, మాణిక్యం, మైలవరం, కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లోని అంగన్వాడీలు, వాడి హెల్పర్లు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న నిరసన కార్యక్రమం ఆదివారం 20 రోజుకు చేరింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లాకమిటీ సభ్యులు బి.రాము మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకలు మధుకుమారి, విశాలాక్షి, తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వవిప్, సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలభాను అంగన్వాడీలకు మద్దతిచ్చి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని, అధికారంలోకి రాగానే అంగన్వాడి వర్కర్లకు జీతాలు పెంచారని అన్నారు. అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లను సామినేని ఉదయభాను ద్వారా ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం అంగన్వాడీ వర్కర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



విజయవాడ



తిరువూరు



మైలవరం



జగ్గయ్యపేట



నందిగామ

ఉధృతంగా మున్సిపల్ సమ్మె

ఆరో రోజు కొనసాగింపు



విజయవాడ



నందిగామ



జగ్గయ్యపేట



తిరువూరు

ప్రజాశక్తి - విజయవాడ : మునిసిపల్ కార్మికుల ఉద్యమం పట్ల ఎన్ని ఒత్తిళ్లు, అవరోధాలు కల్పించినా చివరకు గెలిచేది కార్మికులేనని పలువురు నాయకులు పేర్కొన్నారు. మునిసిపల్ కార్మికుల సమ్మె ఆదివారం నాటికి 6వ రోజుకు చేరింది. వెహికల్ డిపో వద్ద వంటా–వార్పు కార్యక్రమం కొనసాగుతూనే ఉంది. ఎపి మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్ అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ ఎవరూ చేయలేని పనులు సైతం చేస్తున్న పారిశుధ్య కార్మికుల పట్ల అత్యంత కఠినంగా ఈ ప్రభుత్వం వహరిస్తుందని, ఆరు రోజుల నుంచి సమ్మె చేస్తున్న కార్మికుల పట్ల ఎటువంటి సానుభూతి చూపించకపోగా, నిబంధనలకు విరుద్ధంగా పోటీ కార్మికులను రంగంలోకి దించి సమ్మెను విచ్చిన్నం చేసేందుకు ప్రభుత్వం కుయుక్తులు పన్నుతుందని రానున్నకాలంలో మరింత ఐక్యతతో ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరించారు. డివైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులు చేస్తున్న న్యాయమైన సమ్మెకు డివైఎఫ్‌ఐ ప్రతి రంగంలోని ఉద్యోగ, కార్మికుల పట్ల ఈ ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. నూతన సంవత్సరంలో ఈ ప్రభుత్వానికి కార్మికవర్గం తగిన బుద్ధిచెప్తారని హెచ్చరించారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కుయుక్తులు పూనినా కార్మికుల సమ్మె విజయవంతం అవుతుందని అన్నారు. కార్మికుల ఆగ్రహానికి ఈ ప్రభుత్వం గురికాక ముందే మేల్కొంటే మంచిదని హితవు పలికారు. టాక్స్ పేయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎంవి ఆంజనేయులు, సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, ఈస్ట్ సిటీ పార్టీ నాయకులు పి.కృష్ణ, సిపిఎం ఫ్లోర్‌లీడర్, పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, సెంట్రల్ సిటీ సిఐటియు అధ్యక్షులు కె దుర్గారావు, నాయకులు టి.ప్రవీణ్, మున్సిపల్ యూనియన్ నాయకులు టి.తిరుపతమ్మ, మార్తమ్మ, దనకొండ వెంకటేశ్వరరావు, స్టీఫెన్‌బాబు, సూరిబాబు పాల్గొన్నారు. **నందిగామ :** నందిగామలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆదివారం ధర్నా నిర్వహించారు. ఐదు రోజులుగా పారిశుధ్య కార్మికులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, సిఐటియు నాయకులు చనుమోలు సైదులు, కోట కళ్యాణ్, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు నరేష్, రాదా, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు. నందిగామ బార్ అసోసియేషన్ నాయకులు బొందలపాటి నరసింహారావు, మన్నెం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** మున్సిపల్ ఉద్యోగులు, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్ కొరకు ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె ఆదివారం 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్‌లోని పాత మున్సిపల్ కార్యాలయం గేటు ముందు కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరు నగర పంచాయతీ కార్యాలయం వద్ద వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



సాయికుమార్‌ను అభినందిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ఫొటోగ్రఫీలో సాయికి బంగారు పతకం

ప్రజాశక్తి-గన్నవరం : ఉత్తర ప్రదేశ్ లోని హెూలీ ఉత్సవాలలో తీసిన ఒకే ఒక్క ఫోటోకు రెండు జాతీయ స్థాయిలలో ప్రథమ బహుమతి గన్నవరం మండలం దావాజి గూడెం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ డి.జి.ఎం.ఎన్. సాయి కుమార్ అందుకున్నాడు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం మణికర్ణిక ఆర్ట్ గేలరీ సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీలో జాతీయ స్థాయి గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ను పొందాడు. జిల్లా కలెక్టర్ రాజబాబు చేతుల మీదుగా గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ను అందుకున్నాడు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి ఉత్తమ అవార్డులను,పతకాలను పొందాలని సాయికి కలెక్టర్ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చందమామ బాబు,ఎపి.యు. డబ్ల్యూజే సభ్యత్వ నమోదు కమిటీ జిల్లా కన్వీనర్ సి.హెచ్.రమేష్ బాబు,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు ధనియాల అప్పారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ రమేష్‌బాబు

అనాథ వృద్ధాశ్రమానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కోడూరు : ప్రతిఒక్కరూ వారి చుట్టుపక్కల ఉన్న వృద్ధులను గౌరవించాలని వారి యందు స్నేహభావంతో మెలగాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. ఆదివారం కోడూరు మండలం మందపాకల గ్రామపంచాయతీ శివారు చింతకోళ్ల గ్రామంలో గుడే వెంకటేశ్వరమ్మ అలియాస్ రోజ్ మేరీ ఆధ్వర్యంలో నిర్మించబోతున్న జీవితాలయం అనాథ వద్ధుల ఆశ్రమం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొని భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశానికి జేబీడబ్ల్యు ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ గుడే జోసెఫ్ పాల్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి కష్ణాజిల్లా వ్యవసాయ జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, కోడూరు మండలం ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి, జడ్పిటిసి యాదవరెడ్డి వెంకటసత్య నారాయణ, కోడూరు పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు పరిసే మాధవరావు, మందపాకల ఎం.పి.టి.సి పరిపే వెంకటేశ్వరరావు, మందపాకల సర్పంచ్ అద్దంకి శివప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక 25వ వార్డులోని పెదఎరుకపాడులో పలు అభివృద్ధి కార్యక్రమలో భాగంగా కమ్యూనిటీ హాల్‌ను, అడపా వెంకటరమణ(బాబ్జీ) పేరుతో అయన జ్ఞాపకర్థం మున్సిపల్ పార్కును ఎంపి వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వం రావు(నాని)లు ఆదివారం శంకుస్థాపన, ప్రారభోత్సవాలు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రంగ ఆర్ఇసి సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ నిధులు కోటి రూపాయలతో గుడివాడ పట్టణం 25వవార్డు పెద ఎరుకపాడులోని మున్సిపల్ స్థలంలో నిర్మించనున్నట్లు తెలిపారు.ఈ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌కి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడపా బాబ్జి పేరును పెట్టాలని స్థానికులు కోరడంతో అయన పేరును పెట్టేలా కృషి చేస్తామన్నారు. అనతరం అడపా బాబ్జీ పేరు మీద ఉన్న మున్సిపల్ పార్కును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా అధికార ప్రతినిధి ఎంవి నారాయణరెడ్డి, వైసిపి నాయకులు మండలి హనుమంతరావు, పాలేటి చంటి, దుక్కిపాటి శశిభూషణ్, రేమల్లి నీలాకాంత్, అడపా జగదీష్, తోట శివాజీ, అడబాల అప్పారావు, మున్సిపల్ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : సిఐ



మాట్లాడుతున్న సిఐ నవీన్‌నరసింహమూర్తి

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : అనందోత్సాహాలతో జరుపుకునే నూతన సంవత్సర వేడుకల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా హద్దు దాటి ప్రవర్తిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హనుమాన్జంక్షన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ. నవీన్ నరసింహమూర్తి ఆదివారం హెచ్చరించారు. జిల్లా అంతటా సెక్షన్ 30 పోలీయాక్ట్ అమలులో ఉన్నదని, స్థానిక పోలీస్టేషన్ల నుండి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. మద్యం మత్తులో విచక్షణారహితంగా వాహనాలు నడుపుతూ తోటి వారికి ఇబ్బందులు కలిగిస్తే వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు మోటారు వెహికల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పెరికీడు, వీరవల్లి, బొమ్ములూరు,ఆత్కూరు, తదితర ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బం దాన్ని ఏర్పాటు చేయడంతో పాటు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏడీఎల్. జనార్ధన్, ఎం.చిరంజీవి, టి. సూర్యశ్రీనివాస్, టి. తిరుమలరావు పాల్గొన్నారు.



తీవ్రంగా గాయపడిన యువతి

లారీ-ఆటో ఢీ : యువతికి గాయాలు

ప్రజాశక్తి-గుడివాడరూరల్: లారీ, ఆటోను ఢీకొన్న సంఘటనలో యువతి తీవ్రంగా గాయపడిన సంఘటన గుడివాడ మండలం బొమ్ములూరులో ఆదివారం చోటు చేసుకుంది. టిడ్కో నివాస గృహాలలో నివాసం ఉండే కృపా ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడింది. ఆటో డ్రైవర్ గోవిందు ఆటోలో ఐదుగురు ప్రయాణికులతో టిడ్కో గృహాల నుండి బయలు దేరి వస్తుండగా టిడ్కో గృహాల బస్టాండు వద్ద లారీ అతి వేగంగా వచ్చి ఆటోను ఢీ కొంది. ఆటోలోని ముగ్గురు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా ఆటో డ్రైవర్‌కు గాయమైంది. కృపాకు తలకు, భుజానికి తీవ్ర గాయం కాగా తీవ్ర రక్త స్రావం కావడంతో ఆటలో గుడివాడ ఏరియా ఆసుపత్రికి స్థానికులు తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం ఆమెను విజయవాడ తరలించారు. విజయవాడ ఆసుపత్రి నుంచి సమాచారం రాగానే కేసు నమోదు చేస్తామని గ్రామీణ ఎస్ఐ లక్ష్మీనరసింహమూర్తి తెలిపారు.

బాధితుడికి ఆర్థిక చేయూత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం జనసేన పార్టీ కార్యాలయంలో మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని 8.వడివిజన్ విశ్వబ్రాహ్మణ కాలనీకి చెందిన కొల్లూరు తేజ అనారోగ్య సమస్య తో బాధపడుతున్న ఆ కుటుంబానికి ఆదివారం జన సైనికుల సహకారంతో బండి రామకృష్ణ చేతుల మీదుగా పదివేల రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా బండి రామకష్ణ మాట్లాడుతూ స్థానికులు మానవ తావాదులు స్వచ్ఛంద సంస్థలు స్పందించి బాధిత కుటుంబానికి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్ , కర్రి మహేష్ పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న బండి రామకృష్ణ

నూతన సంవత్సర కేలండర్లు ఆవిష్కరణ



క్యాలండర్‌ను అవిష్కరిస్తున్న న్యాయమూర్తి బట్టు దేవానంద్

ప్రజాశక్తి-గుడివాడ : ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ 2024 క్యాలెండర్‌ను న్యాయమూర్తి మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ ఆవిష్కరించారు. ఆదివారం కష్ణాజిల్లా గుడివాడ పట్టణంలోని న్యాయమూర్తి బట్టు దేవానంద్ స్వగహంలో అయన చేతుల మీదగా నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ న్యాయవాదులు తమ వత్తితోపాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే అంశాలపై, ఉదాహరణకు విద్యా వైద్యం తదితర రంగాల్లో ఉద్యోగాలు జీవనోపాధి కల్పించే అంశాలతో కూడుకున్న అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. న్యాయవాదులు యువతి యువకులకు ఆదర్శప్రాయంగా ఉండటంతో పాటు వారి అభివద్ధికి తోడ్పడాలని, ఆర్థికంగా న్యాయ పరంగా సామాజికపరంగా ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జి.శాంతకుమార్,హైకోర్టు న్యాయవాదులు ఐఎల్ఏ రాష్ట్ర సభ్యులు గుంటి సురేష్‌బాబు, ఎన్‌టిఆర్ జిల్లా ఐఎల్ఏ అధ్యక్షులు దేవిడ్ రాజు, అసోసియేషన్ సభ్యులు అను మల బ్రహ్మేశ్వరరావు, కంచర్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అలాగే స్థానిక కాకర్ల వీధిలోని శ్రీజయలక్ష్మీ ఇంజినీరింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్-2024ను ఎంపి వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని)లు ఆవిష్కరించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపి బాలశౌరి, కొడాలి నానిలు మాట్లాడారు. అల్లం రామ్మోహన్ ప్రతి ఏడాది క్యాలెండర్‌ను విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా పట్టణాధ్యక్షులు గొర్ల శ్రీను, మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకటలక్ష్మి, అల్లం సూర్యప్రభ, జ్యోతుల సత్యవేణి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



174 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి ఘంటసాల : చల్లపల్లి సర్కిల్ పరిధిలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఆదివారం ఘంటసాల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ సి.హెచ్.నాగప్రసాద్ మాట్లాడుతూ చల్లపల్లి సర్కిల్ పరిధిలోని చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాల్లో వారం రోజులుగా అక్రమ బెల్టు షాపులపై దాడులు నిర్వహించి రూ.26,100 విలువగల 174 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆదివారం ఘంటసాలలో నిర్వహించిన దాడిలో 115 మద్యం సీసాలను ఎస్సై కే.శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మూడు మండలాలకు సంబంధించి అక్రమ మద్యం కలిగి ఉన్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. 2014, 19 ఎన్నికల సమయంలో కేసులు ఉన్న రౌడీషీటర్లు, కేడీలను బైండోవర్ చేస్తామని, సంక్రాంతి సందర్భంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు కొనసాగినా చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో ఘంటసాల ఎస్ఐ కే.శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనధికార మద్యం విక్రయేతల అరెస్టు



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం సబ్ డివిజన్ డిఎస్పి జయసూర్య ఆధ్వర్యంలో గన్నవరం మండలం సూరంపల్లి, కేసరపల్లి గ్రామాల్లో గన్నవరం సీఐ కనకరావు , ట్రైని డిఎస్పీ శ్రీ వేద , ఎస్ఐ లు శ్రీనివాస్, నాగరాజు, నవీన్ లు సిబ్బందితో కలిసి ఆదివారం దాడులు నిర్వహించారు. ఆ గ్రామాల్లో అనధికారంగా మద్యం విక్రయస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 30 మద్యం సీసాలను స్వాధీనపరచుకున్నారు. అనంతరం ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపమైన చర్యలు తీసుకుంటామన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను రూరల్ సీఐ కె ఏసుబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను తమ కుటుంబ సభ్యులతో తమ తమ ఇళ్లల్లో జరుపుకోవాలని, అలా కాకుండా ఎవరైనా నిబంధనలకు అతిక్ర మించి మద్యం సేవించి రోడ్లపై అర్ధరాత్రి అల్లర్లు సష్టించిన, అదేవిధంగా తాగి ద్విచక్ర వాహనాలు నడిపిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలను అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి ప్రమాదాలకు గురి కాకూడదని, నూతన సంవత్సరం మొదటిరోజు విషాదాలు గా మారకూడదని కోరారు. అదేవిధంగా నూతన సంవత్సర సందర్భంగా ఎవరైనా పేకాట, కోడిపందాలు నిర్వహించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు ఎస్సై జి సత్యనారాయణ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-కోడూరు : మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని కోడూరు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేసి కోడూరు మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రముఖ చిత్రకారుడు జగన్మోహనరావుకు అవార్డులు



ప్రజాశక్తి - భవానీపురం : ప్రముఖ చిత్రకారుడు, భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన 'గిరిజన గీతశిల్పి' బొండా జగన్మోహనరావుకు తాజాగా ప్రతిష్టాత్మక స్వదేశ్ భారత్ గౌరవ్ సమ్మాన్ అవార్డు, నవరత్న అవార్డులు లభించాయి. ఉత్తర ప్రదేశ్‌లోని అయోధ్యకు చెందిన స్వదేశ్ సంస్థాన్ భారత్ ఆధ్వర్యంలోని అయోధ్య కళా సంస్కృతి మహాకుంభ్ సంస్థ నిర్వహించిన చిత్రకళ పోటీల్లో బొండాకు ఈ ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి. ఈ అవార్డులను అందుకున్న ఆయనను పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరామమందిరం ప్రారంభోత్సవ వేడుకలను పురస్కరించుకుని అయోధ్య కళా సంస్కృతి మహాకుంభ్ వారు నిర్వహించిన పోటీల్లో తనకు ఈ రెండు అవార్డులు రావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ 2023 సంవత్సరంలో తనకు దాదాపు 30 వరకు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయని ఆయన చెప్పారు. కొండ కోనల్లో నివసించే గిరిజనులకు కూడా విద్య ,వైద్యం, సమాజంలో తగిన గౌరవం దక్కాలనే లక్ష్యంతో తాను ప్రత్యేకంగా గిరిజనుల జీవితాలపై అనేక చిత్రాలను గీస్తున్నట్లు ఆయన చెప్పారు.మహాత్మా గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియన్ ఎడ్యుకేషన్ అవార్డ్ ,మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్, శౌర్య భారతి అవార్డ్స్, బ్రేవో ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులు ఇప్పటికే జగన్మోహనరావుకు లభించాయి.

చెట్లు నరికివేతపై ఆగ్రహం

ప్రజాశక్తి - వత్సవాయి : వత్సవాయి జిల్లా పరిషత్ పాఠశాలలో ఏళ్ల క్రితం నాటిన భారీ వృక్షాలను నరికివేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్ర పోటీల కోసం శనివారం రాత్రి పాఠశాల గ్రౌండ్‌లో ఉన్న భారీ వృక్షాలను కొంతమంది నరికి వేశారు. 1951లో ఈ పాఠశాల నిర్మించినప్పుడు నాటిన ఈ భారీ వృక్షాల నీడనే విద్యార్థుల స్టడీ అవర్స్ నిర్వహిస్తుంటారు. క్రీడల నిర్వహణ సమయాల్లో కూడా వీక్షకులు ఈ చెట్లనీడనే ఉండి వీక్షిస్తుంటారు. అటువంటి చెట్లను నరికి వేయడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో వృక్షాలను కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ తనకు తెలియకుండానే శనివారం అర్ధరాత్రి సమయంలో చెట్లను నరికి వేశారని చెప్పారు. ఉన్నతాధికారులకు విషయం తెలియజేసి వారిచ్చిన ఆదేశాలతో తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కోట రోజాను సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆమె అందుబాటులో లేరు.

బాలకృష్ణను కలిసిన డూండీ రాకేష్



ప్రజాశక్తి - వన్‌టౌన్ : సినీ హీరో, టిడిపి హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణను డూండీ రాకేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎంతో మంది పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న మనసున్న వ్యక్తి, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణని హైదరాబాద్‌లో ఒక షూటింగ్ లొకేషన్‌లో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు డూండీ రాకేష్ మర్యాద పూర్వకంగా కలిసి బాలకృష్ణను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయం ఏ కాలనీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రాంతీయ కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఇందులో భాగంగా నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులుగా ప్రాంతీయ అధ్యక్షులుగా ఎంవి.నారాయణరావు కార్యదర్శిగా సింకా శ్రీహరి, ప్రాంతీయ కోశాధికారిగా కె.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సభ్యులు సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కారం చేసేలా నూతన కార్యవర్గ సభ్యులకు సహాయ సహకారాలు అందించాలని, సంఘం అభివృద్ధి దిశగా నడిపించేలా సూచించారు. మెట్ల సుధాకర్ రావు, తోట శేషగిరిరావు, రమేష్, పుల్లారావు, కార్యదర్శి బి స్వప్న, బిందు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

దీక్షల విరమణ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, దుర్గమ్మ దేవస్థానంలో ఈ నెల 3 నుండి 7 వరకు నిర్వహించే భవానీ దీక్ష విరమణలు పురస్కరించుకొని వచ్చే భవానీల సౌకర్యం నేపథ్యంలో ఆదివారం ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు ఏర్పాట్లను పరిశీలించారు. వినాయక స్వామివారి దేవస్థానం నుండి ఏర్పాటు చేసిన క్యూ లైన్ ఏర్పాట్లు, సీతమ్మవారి పాదాలు, భవానీ ఘాట్, పున్నమి ఘాట్‌లో కేశఖండన శాలలు, స్నానపు ఘాట్లు, టికెట్ కౌంటర్లు, హోల్డింగ్ ఏరియాలు, కొబ్బరి కాయ కొట్టు ప్రదేశం, ఇరుముడి పాయింట్లు, హోమ గుండములు, ప్రసాదం కౌంటర్‌లు, అన్నదానం ఏర్పాట్లు తదితర ప్రదేశాలను వద్ద ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, ఇంజినీరింగ్ సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ ఇఓ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, ఇంజినీర్ రమాదేవి



మాట్లాడుతున్న బుద్దా వెంకన్న

'సంకీర్ణ ప్రభుత్వం ఖాయం'

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి టికెట్స్ లేవంటే వైసిపిలో మంత్రులు, ఎమ్మెల్యేలు హ్యాపీగా వెళ్లిపోతున్నారని, వైసిపి బి.ఫామ్ ఎవరికి ఇచ్చినా వారు ఓడిపోతారని విమర్శించారు. తమ నాయకుడు చంద్రబాబు అరెస్ట్‌తో ప్రజల్లో వైసిపి పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, 2024లో టిడిపి అధికారంలోకి వస్తుందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో సైకిల్ గెలుస్తుందన్నారు.

ప్రత్యేక హోదా కోసం పోరాడతాం: లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాడతామని జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షులు జె.డి.లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం విజయవాడ చిట్టినగర్‌లో గల పాలఫ్యాక్టరీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జెడి లక్ష్మీనారాయణ సమక్షంలో ఆమ్ ఆద్మీ పార్టీ నేత పోతిన వెంకట రామారావు (రాము) తన అభిమానులతో కలిసి జై భారత్ నేషనల్ పార్టీలో చేరారు. తొలుత చిట్టినగర్ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నుండి ర్యాలీగా మిల్క్ ఫ్యాక్టరీ ఫంక్షన్ హాలుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన పోతిన వెంకట రామారావుకు జెడి లక్ష్మీనారాయణ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యదర్శిగా పోతిన వెంకట రామారావును నియమిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం లక్ష్మీనారాయణ, పోతిన వెంకట రామారావు మాట్లాడారు. పలువురు జైభారత్ పార్టీలో చేరగా వారిని లక్ష్మీనారాయణ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జైభారత్ నాయకులు జెడి లక్ష్మీనారాయణ, రామారావు తదితరులు

భార్య తిట్టిందని భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి - తిరువూరు : భార్య మందలించడంతో మనస్తాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కోకిలంపాడులో ఆదివారం జరిగింది. సెక్టార్-2 ఎస్ఐ పద్మారావు వివరాల ప్రకారం కోకిలం పాడుకు చెందిన గుంజా కోటేశ్వరరావు(40) కుమారులు ఇరువురు అయ్యప్ప మాల ధరించారు. సోమవారం ఇరుముడి ఉండ టంతో పూజా సామగ్రికి భార్య డబ్బులిచ్చింది. కోటేశ్వరరావు పూజా సామాగ్రి తీసుకు రాకుండా ఆడ బ్బుల తో మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. దీనితో భార్య మందలించింది. మనస్తాపానికి గురైన కోటేశ్వరరావు గ్రామ సమీపంలోని మామిడి తోటలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రాజశేఖర్ కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - నందిగామ : ప్రభుత్వ ఆసు పత్రిలో నందిగామ పట్టణంలోని 7వ వార్డుకు చెందిన వైసిపి నాయకులు బెజవాడ రాజశేఖర్ తండ్రి బెజవాడ వసంతరావు (డి.ఎ) చింతలపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఏలూరులోని మార్చురీకి తరలించారు. ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతిమ సంస్కార కార్యక్రమం నందిగామలో ఆదివారం రాత్రి నిర్వహించారు.

మేనిఫెస్టో విడుదల

నందిగామ : తెలుగు రాజాధికార సమితి పార్టీ నందిగామ నియోజవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి జైభీమ్ శ్రీనివాస్ మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల వాహనాలకు టోల్గేట్ ఛార్జీలు లేకుండా చేస్తామన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ సొంత నిధులతో ఏర్పాటు, నియోజకవర్గంలో ఢిల్లీ స్థాయిలో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నియోజకవర్గంలో ఢిల్లీ స్థాయిలో నిరుద్యోగులకు సివిల్స్, గ్రూప్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఉద్యోగ విరమణ వేడుక

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం పల్లగిరి శ్రీవిద్య సిబిఎస్సి స్కూల్‌లో ఆదివారం డాక్టర్ కందుల అప్పారావు ఉద్యోగ విరమణ వేడుక నిర్వహించారు. ఈ వేడుకలో టిడిపి నాయకులతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. సౌమ్య మాట్లాడుతూ నందిగామ చుట్టుపక్కల గ్రామాల వారు డాక్టర్ కందుల అప్పారావు వైద్య సేవలు అందించే దేవుడిగా భావిస్తారని తెలిపారు. విజయవాడ గవర్నమెంట్ హాస్పిటల్ నందిగామ చుట్టుపక్కల గ్రామ ప్రజానీకానికి ఎన్నో వైద్య సేవలకు సహాయ సహకారాలు అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు ఖాజాకు పరామర్శ

ప్రజాశక్తి - నందిగామ : పట్టణంలోని నేతాజీ నగర్‌లో నేటి దినపత్రిక సూర్య స్టాఫ్ రిపోర్టర్ ఎం.ఏ. ఖాజా మాతృమూర్తి జమిలున్ గుండెపోటుతో మృతిచెందడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను నియోజకవర్గ జనసేన ఇంచార్జి తంబళ్లపల్లి రమాదేవి పరామర్శించారు. ఆయన వెంట పార్టీ నియోజవర్గ నాయకులు పూజారి రాజేష్, కార్యదర్శి తెప్పలి కోటేశ్వరరావు, వీర మహిళ కొట్టే వెంకట నరసమ్మ, శ్రీ రామ్, వర్ధన్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రవాస భారత కళాకారిణి నృత్యం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్ర కీలాద్రిపై అమెరికాకి చెందిన అపూర్వ శ్రీవిద్య అద్భుత మైన కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. అమెరికా లో జన్మించిన వీరు వాషింగ్టన్ డీసీలో నివశిస్తు _న్నారు. కళాకారిణి తల్లి దండ్రులు భారత దేశంలో జన్మించి, అమెరికాలో స్థిర పడ్డారు. ప్రదర్శన అనంతరం ఆలయ కార్య నిర్వా హణాధికారి కె.ఎస్.రామారావు కళాకా రిణిని సత్కరించారు. భారత సాంప్రదాయన్ని కొనసాగిస్తున్న తీరు మనందరికి ఆదర్శం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కంచి కామకోటి పీఠం, విజయవాడ - సంప్రదాయ పాఠశాల విద్యార్థులు అమ్మవారికి స్వరార్చన చేశారు. పాఠశాల నిర్వాహకులు విష్ణుభట్ల పద్మావతి విద్యార్థులను సమన్వయపరిచారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం, జగ్గయ్యపేట: నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ అల్లర్లకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం సిఐ పి.శ్రీను హెచ్చరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 31 రాత్రి నుండి వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజలందరూ తమ కుటుంబ సమేతంగా వారి వారి నివాస గృహాల్లోనే నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. సైలెన్సర్లు తీసేసి బైకులు నడిపినా, త్రిబుల్ రైడింగ్ చేసినా, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి రోడ్లపై పంపినా వారిపై క్రిమినల్ కేసులు నమోదవుతాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజా జీవనానికి ఎట్టి ఆటంకం కలిగించకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని డిసెంబర్ 31 రాత్రి విస్తతంగా గస్తీలు ఏర్పాటు చేశామని నిబంధనలను ఎవరు అతిక్రమించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం సిఐ పి.శ్రీను మైలవరం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పరిధిలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎస్పి జనార్ధన్ నాయుడు ఆదేశాల మేరకు సిఐ జానకి రామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జగ్గయ్యపేట ఎస్ఐ డి.ఆనంద్ కుమార్ తెలిపారు. అర్ధరాత్రి ఆరు బయట వేడుకలకు అనుమతులు లేవు. సెక్షన్ 30 పోలీస్ యాక్ట్, సెక్షన్ 144 సిఆర్‌పిసి అమలులో ఉన్నందున బహిరంగ ప్రదేశాలలో ఐదుగురు అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడటం నిషేధం. కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఆంక్షలు తప్పనిసరి. క్లబ్బులు, రెస్టారెంట్లలో వేడుకలు నిర్వహించుకునేందుకు ముందస్తు పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి. నిర్వాహకులు సామాజిక దూరం, ఇతర కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, సీటింగ్ కెపాసిటీలో 60 శాతం వరకు మాత్రమే అనుమతించేలా నిబంధనలు పాటించాలి. **నందిగామ :** నందిగామ పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లకు సిఐ హనీష్ కౌన్సిలింగ్ ఇచ్చారు. వచ్చే మూడు నెలల్లో ఎలక్షన్స్ జరిగే అవకాశాలు ఉన్నాయి, ప్రతి రౌడీషీటర్ ఏ విధమైన చట్ట వ్యతిరేక పనులు చేయకుండా ఉండాలని, నూతన సంవత్సరం అందరూ తమ తమ ఫ్యామిలీలతో వేడుకలు జరుపుకోవాలని, ఎవరు కూడా అర్ధరాత్రి రోడ్లపైన తిరగొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దుర్గామహేశ్వరరావు, ఎస్సై పండు దొర, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ ఒప్పంద పారిశుద్ధ్య కార్మికులు ఆరు రోజులుగా వారి సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తుండటంతో పదో వార్డులో చెత్త చెదారం పేరుకుపోయింది. వార్డు వాసులకు అనారోగ్య సమస్యలు రాకుండా, నూతన సంవత్సరం సందర్భంగా సమస్యను మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వరరావు, ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లి వార్డులో చెత్త ఎక్కువగా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుండటంతో కొన్ని ప్రాంతాలు రెగ్యులర్ కార్మికులచే రామలక్ష్మీ దగ్గరుండి శుభ్రం చేయించారు. శానిటరీ మేస్త్రి సాంబశివరావు ఉన్నారు.

20వ రోజుకు అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కలక్టరేట్ ధర్నా చౌక్‌లో చేపట్టిన సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.రమాదేవి, సెక్టార్ అధ్యక్ష కార్యదర్శులు నాంచారమ్మ , రెజీనా రాణి ,లక్ష్మి, అంజలి, విజయశ్రీ , సీతారత్నం, రత్నకుమారి, సుజాత, సౌజన్య, స్వర్ణలత. పలువురు అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నరు. **ప్రజాశక్తి-గన్నవరం :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు కలిగించినా తను డిమాండ్లు పరిష్కరించే వరకు తమ పోరాటం ఆపే ప్రసక్తే లేదని అంగన్వాడీ కార్యకర్తలు తెలిపారు. గన్నవరం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. డిమాండ్లు సాధించేవరకు పోరాడుతామని అంగన్వాడీలు స్పష్టం చేశారు. వీరి రిలేదీక్షకు సిఐటియు నాయకులు వెంకటేశ్వరరావు, బేతా శ్రీనివాసరావు సంఘీ భావం తెలిపారు. ఎపి అంగన్ వాడీ వర్కర్లు, హెల్డర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, సంఘ నాయకులు సాంబ, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** 20వ రోజు కంటిన్యూ అవుతున్న సమ్మెలి అంగన్వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం చెల్లించాలని సిఐటియు కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రఘు అన్నారు. అంగన్వాడీ హెల్పర్స్ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె 20వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా ఆర్. రఘు మాట్లాడుతూ అతితక్కువ వేతనాలతో అంగన్వాడీ కార్యకర్తలు పని చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని అంగన్వాడి కార్యకర్తలకు సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు నళిని కుమారి, ఎం రేవతి సెక్టార్ లీడర్ రమాదేవి, సిహెచ్ విజయలక్ష్మి, ఎం కనకరత్నం, కాళిమ్మ,విజయలక్ష్మి, ఎపి అంగన్ వాడీ వర్కర్లు, హెల్డర్స్ యూనియన్ నాయకులు రమాదేవి మేరాబి నాయకులు లక్ష్మీప్రసన్న,, భవాని మరియు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బంటుమిల్లి బస్టాండ్ దగ్గర అంగన్వాడి వర్కర్స్ ఆయాలు ఆటపాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటలాడుతూ పాటలు పాడుతూ జగన్మోహన్ రెడ్డి తమ సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు ధనశ్రీ, మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పెడన బంటుమిల్లి కుత్తి వెన్ను మండలాల అంగనవాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి, గుడివాడరూరల్:** ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడిలు సమ్మె కొనసాగిస్తున్నారు. తొలుత గుడివాడ ప్రాజక్టు పరిధిలోని నందివాడ సెక్టార్ పెదలింగాలలో అంగన్‌వాడిగా పని చేస్తున్న వరకుమారి (54) మృతికి సంతాపం తెలియజేశారు. ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అంగన్‌వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు యెండూరి గీత, సిపిఎం కార్యదర్శి ఆర్‌సిపిరెడ్డి, కార్యదర్శి వాణి, ఐద్వా నాయకురాలు రజని, తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు చేస్తున్న సమ్మెకు సిపిఎం నాయకులు బండి ఆదిశేషు ధోని సహదేవుడు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ నాగమణి, అంగన్వాడి యూనియన్ నాయకులు నిర్మల జ్యోతి, గాదే సుశీల, కే పాములమ్మ, కాశి, హంస విజయ రాణి పాల్గొన్నారు. **పామర్రు :** పామర్రులో అంగన్‌వాడీఅ సమ్మె కొనసాగుతోంది. ముందుగా గుడివాడ ప్రాజెక్టు పెదలింగాల అంగన్వాడి సెంటర్ కార్యకర్త వర కుమారి మృతికి నివాళులర్పించారు. శిబిరాన్ని సిఐటియు నాయకులు ఓ గంగాధర్ ప్రసాద్ ప్రారంభించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి లంకె నరేంద్ర, పామర్రు మండల ప్రధాన కార్యదర్శి సొంఠి అంక రవి. రామారావు.ఆనంద్ కుమార్. శ్రీనివాసరావు తదితరులు శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలియజేశారు. అనంతరం వారి చేస్తున్న రిలే దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ప్రాజెక్టు నాయకులు కే ఉమారాణి, పద్మ, రత్నశ్రీ, చిన్నారి, రాజేశ్వరి పాల్గొన్నారు. కార్మిక సంఘాల నాయకులు ముళ్ళపూడి విల్సన్.కె నాగభూషణం. మన్నే శ్రీనివాస్.తదితరులు పాల్గొని వీరికి మద్దతు ప్రకటించారు.**ప్రజాశక్తి -మొవ్వ :** ఆటపాటలతో అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు.అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె ఆదివారం 20వ రోజు కొనసాగింది.ఆటపాటలతో నిరసన తెలిపిన అంగన్వాడీలు ఆపై నిరసన దీక్షను కొనసాగించారు. సిఐటియు నాయకులు కరీముల్లా తదితరులు సంఘీభావం తెలిపారు.


బంటుమిల్లిలో...


మొవ్వలో...


మచిలీపట్నంలో...


కంకిపాడులో..


పామర్రులో...

ప్రజల సహకారంతోనే అభివృద్ధి : వంశీ



ప్రజాశక్తి-గన్నవరం : కొత్త ఆశలు, ఆకాంక్షలతో 2024వ సంవత్సరంలో అడుగు పెడుతున్న గన్నవరం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. కొన్ని అనివార్య కారణాలవల్ల నూతన సంవత్సరం మొదటి రోజున ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, అందుకు చాలా బాధగా ఉందని పేర్కొన్నారు. అయితే ఈ సంవత్సరమంతా తనపై చూపిన విశేషమైన ప్రేమాభిమానాలు, ఆదరణకు ప్రజానీకానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేసారు. మీ ప్రోత్సాహం, సహకారంతో గన్నవరం నియోజకవర్గంలో అభివద్ధిని సాధించినట్లు చెప్పారు. సీఎం జగన్ నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం అనేక అంశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, దేశంలోనే అగ్రగామిగా నిలవడం గర్వకారణమని అన్నారు.

4న మచిలీపట్నంలో మినీ జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ సంయుక్త ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను -జనవరి 4 గురువారం ఉదయం 10 గంటలకు, మచిలీపట్నంలోని బైపాస్ రోడ్ లో గల కష్ణవేణి ఐటిఐ కళాశాలలో 'మినీ జాబ్ మేళా' నిర్వహి ంచనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి దేవరపల్లి.విక్టర్‌బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్ .శ్రీనివాసరావు లు ఆదివారం సంయుక్తంగా ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈ మినీ జాబ్ మేళాలో "జియో టెలికాం" కంపెనీలో గల వివిధ ఉద్యోగాలకు సంబంధించి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాలకు 18 సంవత్సరాల నుండి 22 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తిచేసిన యువకులు సదరు ఇంటర్వ్యూలకు తమ బయోడేటా, సరిఫికేట్స్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డ్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు 12,000 నుండి 17,500 ల వరకు వేతనం ఉంటుందన్నారు. ఈ సదవకాశాన్ని, జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగ పరచుకోవాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా skilluniverse.apssdc.in వెబ్సైట్ నందు తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 99664 89796 నందు సంప్రదించాలన్నారు.

కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నూతన ఆంగ్ల సంవత్సరం 2024 ను పురస్కరించుకుని కృష్ణా జిల్లా ప్రజలందరికి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కోవిడ్ జాగ్రత్తలు విధిగా పాటిస్తూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆరోగ్యకర వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని కలెక్టర్ కోరారు.

గోవాడ చంటి మరణం విషాదకరం : టిడిపి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ చంటి మరణం అత్యంత విషాదకరమని మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకళ్ళ బుల్లయ్య అన్నారు. ఆదివారంచంటి సంతాప కార్యక్రమంలో కంటి మరణం తెలుగుదేశం పార్టీకి తీరం లోటు అని అన్నారు. ఆదివారం జరిగిన సంతాసభలో వారు పాల్గొని చంటి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ హఠాన్మరణం పొందటం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందనీ..చంటి మరణం తీరని లోటని తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, నిడమానూరి దిలీప్ కుమార్ గువ్వబత్తిన నాగేశ్వరరావు, షేక్ నబీ ఘోరి ,మోర్ల శివ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్ తదితరులు



విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు బాగా చదువుకొని కష్ణాపురం గ్రామానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని యలమర్రు ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రావెళ్ల వరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం పమిడిముక్కల మండలంలోని కృష్ణాపురం ప్రాథమిక పాఠశాల జగజ్జీవ న్‌రావ్ కాలనీలో విద్యార్థులకు పుస్తకాలు, ఎగ్జామినేషన్ కిట్లు ఆయన పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువు వల్ల సాంస్కతిక రాజకీయ మత విలువలు పెరుగుతాయని, ఆర్థికంగా కుటుంబాలు బలపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొండవీటి బాబు, కొండవీటి యోబు, కాటూరి ఏసు పదం, కొండవీటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనం నందు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వల్లభనేని సుబ్బారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారంతో 100 మంది నిరుపేదలకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేసినట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు తెలిపారు. పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ వై పి సి ప్రసాద్ , లయన్స్ ప్రతినిధులు వల్లభనేని వెంకట సుబ్బారావుచౌదరి , పోలవరపు వెంకటరావు , పొట్లూరి రవి , సురపనేని పరంధామయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడివాడ : ఇటీవల కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలకు మద్దతు తెలిపిన సమయంలో కరోనా వల్ల ముగ్గురు పారుశుద్ధ్య కార్మికులు మరణించారని వారిని అదుకోవాలని కార్మికులు విన్నపానికి స్పందించి ఒకోక్క కుటుంబానికి టిడిపి ఇన్‌చార్జి వెనిగండ్ల రాము రూ 50వేల చొప్పున అందజేసి మనవాతవాన్ని చాటు కున్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద దీక్షలు చేస్తున్న శిభిరం వద్ద వెనిగండ్ల రాము తన పార్టీ, మిత్రపక్ష పార్టీ అయిన జనసేన నాయకులతో కలసి రూ1లక్ష 50వేలు రూపాయిల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ,రూరల్ టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, నాయకులు పంద్రాజు సాంబయ్య, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బాలికలు విద్యావంతులైతేనే సమాజాభివృద్ధి : కొనకళ్ల

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : బాలికలు ఉన్నత విద్యావంతులైతేనే సమాజం అభివద్ధి చెందుతుందని మాజీ ఎంపీ, హిందూ కళాశాలల అనుబంధ సంస్థల అభివద్ధి కమిటీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు అన్నారు.ఆదివారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరాశపేట లో నిర్వహిస్తున్న ఉచిత బాలికల హాస్టల్ లో పలు సేవా కార్యక్రమాలు అందించారు. హాస్టల్ విద్యార్థులకు నిత్యవసర వస్తువులను బచ్చుల బోసు బాబు, మైత్రి ఫౌండేషన్ అధ్యక్షుడు, వేణు కుమార్ లు అందించారు. జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి, శంకరరావు సబ్బులు అందజేశారు.పేద విద్యార్థులకు కావలసిన పరీక్ష ఫీజు పదివేల రూపాయలు స్టార్ కళాశాల కరస్పాండెంట్ శ్రీరామ్ అందజేశారు.సంస్థ అధ్యక్షుడు కే సాయి కష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో కొనకళ్ల నారాయణరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మచిలీపట్నం నగర కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్, శ్రీవాణి, డాక్టర్ బందావనం శ్రీనివాసచార్యులు, పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అనుపమ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, ఉల్లి రంగారావు, డైరెక్టర్, ముదిగొండ శాస్త్రి పాల్గొన్నారు.

వెటర్నరీ కళాశాల విద్యార్థుల ఆందోళన

ప్రజాశక్తి-గన్నవరం : పశువైద్యంపై ప్రభుత్వంలోని ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి తన సొంత మీడియాతో ప్రజలను తప్పుడు ప్రచారం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం వెటర్నరీ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. గన్నవరం మండలం కేసరపల్లి ఎన్టీఆర్ వెటర్నరీ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు నిరసన చేపట్టారు. తప్పుడు ప్రచారం చేయొద్దు.. తమ జీవితాలతో ఆడుకోవద్దని నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి సొంత పత్రికలో వచ్చిన కథనం పచ్చి అబద్ధం, అవాస్తవమని తెలిపారు. ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు.

ప్రత్యేక సిబ్బందిని పెంచి పరిశుభ్రంగా ఉంచండి

విజయవాడ మేయర్ భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగర పరిధిలో శనివారం రాత్రి నుండి నైట్ శానిటేషన్ నిర్వహణ, ఆదివారం ఉదయం స్పెషల్ టీమ్స్‌తో నగర పరిశుభ్రత జరుగుతున్న నేపథ్యంలో విజయవాడ నగరవాసులు ఎటువంటి ఇబ్బందులు పాలవకుండా ఉండేందుకు విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి సిబ్బందిని పెంచి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ రత్నావళికి ఆదేశాలిచ్చారు. మేయర్ ఆదివారం ఉదయం తన పర్యటనలో భాగంగా 40 డివిజన్ ఆర్టీసీ డిపో ఏరియా, 24వ డివిజన్ శాతవాహన కాలేజ్ ప్రాంతం, పదవ డివిజన్ ఫన్ టైమ్స్ రోడ్డు ప్రాంతం, మూడవ డివిజన్ కనకదుర్గ నగర్ ప్రాంతాలు పరిశీలించారు. ప్రత్యేక సిబ్బందిని పెంచి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. విజయవాడ నగరంలో ఉన్న మూడు నియోజకవర్గాలలో 651 బ్లాక్ స్పాట్స్ (ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రధాన ప్రాంతాలు) మరియు లీగసి వేస్ట్ పాయింట్స్‌ని గుర్తించామని కార్పొరేషన్ సిబ్బంది, ప్రత్యేక పారిశుధ్య సిబ్బంది నిరంతరం పారిశుధ్య నిర్వహణలో నిమగ్నమై ఉన్నారని, ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకల్లా చెత్త తరలింపు వాహనాలతో దాదాపు 250 కు పైగా ట్రిప్పులలో చెత్తను ట్రాన్స్ఫర్ స్టేషన్ కు పంపించామని చెప్పారు. నగర పౌరులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విజయవాడ నగరపాలక సంస్థ పని చేస్తుందన్నారు.



వ్యర్థాల పునర్వినియోగంపై విఎంసి దృష్టి

రీసైక్లింగ్ కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు - కాలనీలు, మురికివాడల్లో అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి-విజయవాడ ప్రతినిధి

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త తగ్గిండంతో పాటు దానిని రీసైకిల్ చేయడం, తద్వారా వస్తువులను తయారు చేయడం వాటిని తిరిగి పునర్వినియోగించడం అనే ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంపై నగర వాసుల్లో అవగాహన కల్పించడంపై విస్తృత ప్రచారం చేయడంపై విఎంసి దృష్టి సారించింది. స్వచ్ఛ సర్వేక్షణకు సంబంధించి విఎంసి ర్యాంకింగ్ మెరుగుపరచుకోవడానికి ఇది వరకు వివిధ రకాల స్వచ్ఛ కార్యక్రమాలను చేపట్టింది. అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని తెరపైకి తెచ్చింది. స్వచ్ఛ ర్యాంకింగ్‌లో మెరుగైన స్థానం సాధించాలంటే వ్యర్థాల సేకరణ, వాటి రీసైక్లింగ్, పునర్వినియోగం వంటివి కీలకమైన అంశాలు. ఉపయోగించిన పదార్థాలు, పాత వస్తువులు, పనికి రాని వస్తువులు సేకరించి తరువాత వాటిని ఉపయోగకరమైన వస్తువులుగా తయారు చేయడం దీని ప్రధాన లక్ష్యం. దీంతో వీటిని ఇతర చెత్త పదార్థాలతో కలిపేసి డంపింగ్ యార్డ్‌లో పారబోయడం, అనంతరం వీటి నుంచి దుర్గంధమైన చెడు వాసనలు రావడం వంటివి తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. డంపింగ్ వంటి ప్రక్రియను నిరోధించడానికి రీసైక్లింగ్, పునర్వినియోగం వంటి పద్ధతులు సమర్థవంతంగా ఉయోపగపడుతాయని విఎంసి అధికారులు చెబుతున్నారు. నగర వ్యాప్తంగా ఇలాంటి రీసైక్లింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆలోచనలు చేస్తున్నారు. దాదాపు 66 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. తర్వాత వాటి సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోనున్నారు. ఎస్‌హెచ్‌జిలతో వీటిని నిర్వహించాలని ఆలోచనలు చేస్తున్నారు. సేకరించిన పాత వస్తువుల నుంచి రీసైక్లింగ్ ప్రక్రయ ద్వారా క్లాత్ బ్యాగ్‌లు, డోర్ మ్యాట్‌లు, క్లాత్ రోప్‌లు, పేపరు, గృహోపకరణాలు వంటి వస్తువులను ఈ రీసైక్లింగ్ ప్రక్రియ ద్వారా తయారు చేయనున్నారు. ఈ వినూత్న కార్యక్రమంలో వలంటీర్లు, స్థానిక రెసిడెన్షియల్ అసోసియేషన్లు, పారిశుధ్య కార్మికులు, ఎన్‌జివోలను భాగస్వాములు చేయాలని ఆలోచనలు చేస్తున్నారు. వీరితో పాటు ప్రజాప్రతినిధులను కూడా భాగస్వాములు చేయాలని చూస్తున్నారు. వీరి ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నారు. స్థానికంగా కాలనీలు, మురికివాడలలో అవగాహనా శిబిరాలను ఏర్పాటు చేసి వ్యర్థాల రీసైక్లింగ్, పునర్వినియోగం ప్రక్రియల గురించి వివరించనున్నారు.

నోట్ పుస్తకాల్విండి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: నూతన సంవత్సరం సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు, ఉద్యోగులు, ఆత్మీయులు, సన్నిహితులు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలకు బదులు నోట్ పుస్తకాలు, పెన్నులు వంటివి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నోట్ పుస్తకాలు, పెన్నులు వంటి చిరుకానుకలు పేద విద్యార్థుల విద్యాభివద్ధికి దోహదపడతాయని.. పుష్పాలు, పండ్లు ఒక్క రోజుతోనే నిరుపయోగమవుతాయని.. ఒక పుస్తకం పేద విద్యార్థుల జీవితంలో విద్యా వెలుగులు నింపుతుందని.. అలాంటి గొప్ప కార్యక్రమంలో మీరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. మీరిచ్చే పెన్నులు, పుస్తకాలు పేద విద్యార్థులకు అందించడం జరుగుతుందని.. వారి కతజ్ఞతలు, ఆశీస్సులు మీపై ఎప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంలో జిల్లా అగ్రగామిగా నిలవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: గతం కంటే మిన్నగా 2024 నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు ఆనందమయ జీవితం గడపాలని జిల్లా కలెక్టర్ ఎస్. దిల్లీరావు ప్రజలకు నూతన అధికారులకు ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాల్లో మరింత పురోగతి సాధించేలా జిల్లా యంత్రాంగం మరింత నిబద్ధతతో ప్రజల కోసం నిరంతరం కషి చేస్తుందన్నారు. వ్యవసాయదారులు, రైతులు పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆర్థికంగా బలపడేందుకు ఈ కొత్త ఏడాది పునాది కావాలన్నారు. విద్యార్థులు గొప్ప ఫలితాలు సాధించాలన్నారు. జిల్లా అభివద్ధి కోసం బాధ్యతలు నిర్వర్తిస్తున్న వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు ఈ నూతన సంవత్సరంలో ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు... పాడిపంటలతో... మరింత సమద్ధిగా జిల్లా ప్రజలు సంతప్త స్థాయి జీవితం గడపాలన్నారు. గణనీయమైన స్థాయిలో సంక్షేమ ఫలాలు అందరికీ లభించాలన్నారు. ఉపాధి రంగం ఏడాది మరింత బలపడాలని ఆకాంక్షించారు.

మేయర్, డిప్యూటీ మేయర్ల శుభాకాంక్షలు

విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం నాడు విడుదల చేసిన ప్రకటనలో ఆమె నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల శ్రేయస్సే ప్రథమ ధ్యేయంగా నగర పరిశుభ్రతే ప్రథమ లక్ష్యంగా పరిశుభ్రమైన నగరాన్ని ప్రజలకు అందిస్తున్నామని, నూతన సంవత్సరంలో కూడా నగర ప్రజల సేవలో అనునిత్యం విజయవాడ నగరపాలక సంస్థ నిమగ్నమై ఉంటుందన్నారు. విజయవాడ నగర ప్రజలకు డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ, ఎపిఐడిసి చైర్‌పర్సన్, కార్పొరేటర్ బండినాగేంద్ర పుణ్యశీల, విజయవాడ నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విజయవాడలో న్యూ ఇయర్ జోష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

2024 నూతన సంవత్సర వేడుకలు నగరంలో అంబరాన్నంటాయి. 2023 సంవత్సరానికి వీడ్కోలు చెపుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం చెపుతూ నగరంలో ఏర్పాటుచేసిన పలు న్యూ ఇయర్ వేడుకలు సందడిగా జరిగాయి. నగరంలో రాత్రి 11 గంటల నుండి యువత రోడ్లపైకి వచ్చి నూతన సంవత్సర వేడుకలు ఒకరికొకరు చెప్పుకుంటూ ఆనందోత్సాహాలతో గడిపారు. ప్రదానమైన ఎం.జి.రోడ్డులో బెలున్లు ఎగురవేస్తూ,... బూరలు ఊదుతూ ' హ్యాపీ న్యూ ఇయర్ ' అంటూ యువత ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ సందడి చేశారు. పోలీసులు నిబంధనలు ఆంక్షలు విధించినప్పటికీ రాత్రి 11 గంటల నుండి 12.30 గంటల వరకు పర్మిషన్ ఇవ్వడంతో యువత రోడ్లపైకి వచ్చి వేడుకలను చేసుకున్నారు. మువత రోడ్డుపై తిరుగుతూ కనిపించిన వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నగరంలోని వివిధ హెూటళ్లలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.



మొదటిపేజీ తరువాయి

మత్స్య సంపద అభివృద్ధికి చర్యలు

వాహన సదుపాయం, షాపుల ఏర్పాటు తదితర రూపాల్లో ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుంది. దీనిని పెద్ద ఎత్తున రాష్ట్రంలో చేపట్టిన ప్రభుత్వం, ఎన్‌టిఆర్ జిల్లా వ్యాప్తంగా ఫిష్ ఆంధ్రా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుంది. చేప వినియోగం పెరిగినట్లయితే ఆరోగ్యకరమైన మనుషులు తయారయ్యి, మంచి సమాజంగా రూపుదిద్దుకోవాలని ప్రభుత్వం లక్ష్యం.

ప్రశ్న : ప్రభుత్వ నినాదం ఏమిటి?

ఫిష్ ఆంధ్ర-ఫిట్ ఆంధ్ర, చేపలు తినండి... ఆరోగ్యంగా ఉండండి అనే నినాదంతో ప్రభుత్వం పని చేస్తుంది.

ప్రశ్న : సరికొత్త రుచులతో చేపల ఆహారాన్ని ఏ విధంగా పరిచయం చేసే కార్యక్రమాన్ని నిర్వహించబోతోంది?

సి ఫుడ్ ఫెస్టివల్‌ను మత్స్యశాఖ, భూమి ఆర్గానిక్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించాం. ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రతి ఒక్కరూ సందర్శించి, చేపలతో వివిధ రకాల వంటకాలపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆ ఫెస్టివల్‌లో జిల్లా కలెక్టర్ కోరారు.

ప్రశ్న : చేపల ఆహార వినియోగం ఎలా పెంచాలనుకుంటున్నారు?

ఆక్వా ఉత్పత్తుల వినియోగాన్ని పెంచి ప్రజలకు అధిక పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని పరిశుభ్రమైన వాతావరణంలో అందించాలని వాటిని లైవ్ ఫిష్‌లుగా, తాజా చేపల ఉత్పత్తులను, రుచికరంగా తయారు చేసి, ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా చేపల ఆహార వినియోగం పెరుగుతుంది.

ప్రశ్న : ఔత్సాహిక వ్యాపారులకు ప్రభుత్వ పరంగా రుణ సదుపాయం ఎలా ఉంటుంది?

ఫిష్ మార్కెట్ కోసం ఒక్కో షాపు రూ.20 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసుకుంటే దానిలో లబ్దిదారుడి వాటా సొమ్ము రూ.15 శాతం, అలాగే ఎస్‌సి, ఎస్‌టిలకయితే 60 శాతం, ఇతరులకయితే 40 శాతం చొప్పున ప్రభుత్వ పరంగా సబ్సిడీ ఇస్తూ మిగిలిన సొమ్మును బ్యాంక్ ద్వారా రుణ సదుపాయం కల్పిస్తుంది.

ప్రశ్న : మార్కెట్ కోసం ప్రస్తుతం జిల్లాలో ఎన్ని షాపులను ప్లాన్ చేశారు?

ప్రస్తుతం 15 షాపులు ప్లాన్‌లో ఉన్నాయి. వీటిల్లో గొల్లపూడి, రాఘవయ్య పార్కులో ఫిష్ మార్కెట్ వ్యాపారం కోసం ఏర్పాటు చేసిన షాపులు ఇప్పటికే రన్నింగ్‌లో ఉండగా, మరో రెండు షాపులు ఈ వారంలో రన్నింగ్‌లోకి వస్తాయి. ఇంకొక మూడు వివిధ దశల్లో ఉన్నాయి. ఇవి కాకుండా రూ. లక్ష నుంచి మూడు లక్షల వరకు విక్రయాల సామార్థ్యం కల్గిన చిన్న షాపులు జిల్లా వ్యాప్తంగా 231 ఏర్పాటు చేయడం జరుగుతుంది. 90 షాపుల్లో ఇప్పటికే 60 షాపులకు ప్రభుత్వం సైట్ మంజూరు చేసింది. ఫెర్రీలో చిరు వ్యాపారులకు 45 షాపులు, పున్నమి ఘాట్‌లో 12, తిరువూరులో 30 షాపులు, జగ్గయ్యపేట 17 చొప్పున ఇవ్వడానికి అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. రూ.10 లక్షల అంచనా విలువ కల్గిన పెద్ద షాపులు 30 ఏర్పాటు చేయాలని టార్గెట్ కాగా, రూ.20 లక్షల అంచనా వ్యయం కల్గినవి మరో 14 షాపులు ఏర్పాటుకు ప్రభుత్వం ప్లాన్ చేసింది.

ప్రశ్న : జిల్లాలో ఫిష్ సొసైటీలు ఎన్ని ?

జిల్లాలో 86 సొసైటీలున్నాయి. వీటిల్లోని సభ్యులు 3,816 కాగా, లైసెన్స్ కల్గి చేపలు పట్టుకునే వారు మరో నాలుగు వేల మంది ఉంటారు. చేపల చెరువులు 137 వరకు జిల్లాలో ఉన్నాయి.

ప్రశ్న : కృష్ణా కెనాల్‌లో మత్స్య సంపద ఎంత ఉంటుంది?

కృష్ణా కెనాల్‌లో ఏడాదికి చేపలు 100 టన్నుల వరకు, రొయ్య 10 టన్నులు, వ్యాపారం టర్నోవర్ ఏడాదికి రూ.3 కోట్ల వరకు ఉంటుంది. ప్రత్యక్షంగా పది వేల మంది, పరోక్షంగా మరో 30 వేల మంది ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు.

సరి'కొత్త' ఆశలతో...

ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఆరు స్థానాలను వైసిపి గెలుచుకుంది. ఈ ఏడాది జరిగే ఎన్నికల్లోనూ ఉన్న సీట్లు నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తుంది. గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరికీ తిరిగి ఈ ఎన్నికల్లో అధిష్టానం సీట్లు కేటాయింస్తుందా లేదా అని చర్చ జరుగుతుంది. పెనుమాలూరు ఎమ్మెల్యే పార్థసారథి ప్రజలు గుండెల్లో పెట్టుకుని చూసుకున్నా అధినాయకుడు మాత్రం తనకు తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన చెందడం ప్రాధాన్యత సంతరించుకుంది. టిడిపి, జనసేన పొత్తులపై ఆ పార్టీ నాయకుల్లో సందిగ్ధం నెలకొంది. ఈ రెండు పార్టీలు కలిసి ఈ సారి జిల్లాపై ఆధిపత్యం సాధించేలా మెజారిటీ స్థానాలు గెలుచుకుంటామనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తు కాలం ప్రజా ఉద్యమాలదేనని వామపక్షాలు భావిస్తున్నాయి.

సమ్మె విచ్ఛిన్నానికి కుట్ర

అంతటితో ఆగకుండా సమ్మె శిబిరాన్ని కూల్చివేశారు. దీంతో పోలీసులకు, మున్సిపల్ కార్మికులకు మధ్య జరిగిన తోపులాటలో మహిళా కార్మికురాలితో పాటు సిఐటియు మండల కార్యదర్శి మహేష్ అస్వస్థతకు గురయ్యారు. చికిత్స పొందుతున్న వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, సిఐటియు మైలవరం, జి.కొండూరు మండలాల కార్యదర్శులు సిహెచ్.సుధాకర్, కె.బాలకృష్ణ, టిడిపి, జనసేన నాయకులు పరామర్శించారు. అరెస్టయిన కార్మికులు, నాయకులను పోలీసులు సాయంత్రానికి వదిలిపెట్టారు.

అక్రమ అరెస్టులకు నిరసనగా ర్యాలీ

ఇబ్రహీంపట్నం మున్సిపల్ బ్రాంచ్ ఆఫీస్ ఎదుట శాంతియుతంగా సమ్మె చేస్తున్న కార్మికులను సైతం అరెస్టు చేసి పోలీసులు అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులకు నిరసనగా కొండపల్లి స్టేషన్ సెంటర్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పోటీ కార్మికులతో పనులు చేయించడం తగదన్నారు. పోలీసుల అక్రమ అరెస్టులను ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు గొల్లపూడి ప్రసాద్, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి మర్రెడ్డి వెంకటరెడ్డి, విజయవాడ నగర కార్యదర్శి కాసాని గణేష్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు కలకోటి బసవయ్య, యువజన నాయకులు అనకాపల్లి కనకరాజు, కూర జాన్‌బాబు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టును ఖండించండి : సిఐటియు

సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు, సిఐటియు నేతల అక్రమ అరెస్టులను సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో పోటీ కార్మికుల్ని అడ్డుకున్నందుకు కొండపల్లి మున్సిపల్ కార్మికులను, సిఐటియు మండల కార్యదర్శి యం.మహేష్‌లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారని పేర్కొన్నారు. ఆ సందర్భంలో జరిగిన తోపులాటలో మహేష్ ఊపిరి అందక తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, ఆయనను హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించాల్సి వచ్చిందని తెలిపారు. పోలీసులు అత్యంత అమానుషంగా వ్యవహరించారని, కార్మికులు ఏర్పాటు చేసుకున్న టెంట్‌ను కూడా కూల్చేవేశారని మండిపడ్డారు. నిర్బంధాలతో సమ్మెను ఆపలేరని హెచ్చరించారు. సంవత్సరాల తరబడి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్లే తప్పనిసరి పరిస్థితుల్లో నిరవధిక సమ్మెకు దిగాల్సి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయాలనే ప్రయత్నాలు మానుకోవాలని, ఇప్పటికైనా కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వాణిజ్య బ్యాంకులకు ధీటుగా కెడిసిసి బ్యాంకు సేవలు

- చైర్మన్ తాతినేని పద్మావతి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో వాణిజ్య బ్యాంకులు కన్నా దీటుగా కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మెరుగైన సేవలందిస్తుందని బ్యాంక్ అధ్యక్షురాలు తాతినేని పద్మావతి స్పష్టం చేశారు .ఆదివారం బ్యాంకు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 2023 మార్చి 31 నాటికి 9,881 కోట్లుగా ఉన్న బ్యాంకు వ్యాపారం 2023 డిసెంబర్ 10, 900 కోట్లకు పెరిగిందన్నారు. నికర లాభం 42 కోట్ల నుండి 50 కోట్లకు చేరిందన్నారు. అలాగే కమర్షియల్ మరియు ప్రైవేట్ బ్యాంకులకు దీటుగా సాంకేతిక పరంగా సహకార బ్యాంక్ ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అన్ని



సంఘాలలో మైక్రో ఏటీఎంల ద్వారా అన్ని బ్యాంకులకు చెందిన కార్డులను ఉపయోగించుకొని నగదును డ్రా చేసుకునే సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని సంఘాలను కంప్యూటరీకరణ చేస్తామన్నారు. అలాగే రైతులకు అవసరమైన అన్ని రుణ సదుపాయాలను బ్యాంకు ద్వారా అందిస్తామన్నారు. అలాగే రైతుల పిల్లల కొరకు ఎడ్యుకేషన్ రుణాలను మంజూరు చేయడంతో పాటు విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థుల కొరకు రుణాలను కూడా అందిస్తామన్నారు. సంఘాలలో రుణాలు పొందిన రైతులు ఎవరైనా మరణించిన ఎడల వారికి మట్టి ఖర్చుల నిమిత్తం 10,వేల రూపాయలు అందిస్తున్నామన్నారు. అలాగే రుణాలు తీసుకున్న రైతులకు లక్ష రూపాయల వరకు జీవిత భీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు గడిదేశి.పేద వెంకయ్య, పడమట, సుజాత,బ్యాంక్ సిఈఓ ఏ.శ్యామ్ మనోహర్,లు పాల్గొన్నారు.

ఆరో రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

పెనమలూరు : వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కార్మికులు ఆరో రోజు అర్ధనగ్నంగా సమ్మెను కొనసాగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ కార్మికులందరి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐక్యంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి పంచికల రంగారావు, పెనమలూరు మండలం సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు అధ్యక్షురాలు యలమల సరళ, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కార్యదర్శి మధిర ఏడుకొండలరావు, తాడిగడప మున్సిపాలిటీ సిఐటియు కోశాధికారి చొప్పర రత్న కరుణ, తాటిపర్తి వెంకటరెడ్డి. కంచర్ల పద్మ. గుడికందుల రామ్మోహన్. రామ్ పత్తి బాబులు. తమ్మిశెట్టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి- మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం లోని నేరు సెంటర్,బస్ స్టేషన్, రేవతీ సెంటర్, బెటీ సెంటర్, రాజా గారి సెంటర్ మొదలైన ప్రాంతాలలో రోడ్లపై నివసించే అభాగ్యులకు, నిరాశ్రయులకు 50 కి పైగా హెల్పింగ్ స్పాట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో మచిలీపట్నం మాజీ మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తన వంతుగా కొన్ని దుప్పట్లు అందించి ఔదార్యం చాటుకున్నారు. హెల్పింగ్ స్పాట్ సంస్థ డైరెక్టర్ ఉమామహేశ్వరి,సభ్యురాలు సుకన్య, చరణ్, నజీర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : తైక్వాండో పోటీలలో స్వర్ణ పథకాలు సాధించిన విద్యార్థులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ సత్కరించారు. ఈ నెల29,30 తేదీల్లో విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో చల్లపల్లి పవన్ స్పైక్వాండ్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు మార్గాన్ని తనయ్, బాలాజీ, ఆరిగళ్ళ కార్తికేయ, హేమరాజు స్వర్ణ పథకాలు సాధించారు. వీరు జనవరి19,20,21 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారని కోచ్ కందుల పవన్ తెలిపారు జాతీయస్థాయిలో కూడా రాణించాలని బుద్ధ ప్రసాద్ ఆ విద్యార్థులకు ఆశీస్సులు



విద్యార్థులను సత్కరిస్తున్న బుద్ధ ప్రసాద్

అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూ రీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

సిమెంట్ బల్లలు ఏర్పాటు

ప్రజాశక్తి-అవనిగడ్డ : శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు, పాఠశాల నాయుడు తండ్రి తోట చక్రపాణి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అవనిగడ్డలోని పలు ప్రాంతాలలో సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. ఆదివారం 20 వేల విలువ గలిగిన ఐదు సిమెంట్ బాలలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తోట శ్యామ్ కృష్ణ సాయి, ధీరజ్, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎలవర్తి నాంచారయ్య మోపిదేవి కోటేశ్వరరావు, కర్ర ఆదిశేషు దామెర్ల నాగరాజు, బచ్చు ఆదినారాయణ షేక్ ఫరీద్ పాల్గొన్నారు

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బేతా శేషుకుమార్,చెన్నుబోయిన శివనాగరాజు అన్నారు. బాపులపాడు మండలం కె.సీతారాంపురం,ఆరుగొలను, గ్రామాలలో క్రైస్తవులకు టీడీపీ ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు అందజేసిన చీరలు, కానుకను ఆదివారం అందజేశారు. ఆరుగొలనులో గ్రామ కమిటీ అధ్యక్షుడు బేతా శేషుకుమార్, అన్నే అనిలకుమార్, మూల్పూరి వెంకటరత్నం, తుమ్మల బ్రహ్మాజీ, రావులపాటి భానుకుమార్, చోడేబోయిన రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. కె.సీతారాంపురంలో అధ్యక్షుడు చెన్నుబోయిన శివనాగరాజు,కాండ్రు అజయ్,ప్రొద్దుటూరి గంగరాజు, చౌటపల్లి చిరంజీవి, మరియదాసు, భాగ్యరాజు, సొదిమెళ్ల రాజశేఖర్, గాలంకి కిరణ్బాబు, తదితరులు పాల్గొన్నారు

నిధులు ఉన్నా నిర్లక్ష్యం

- రూ.80 లక్షల వ్యయంతో భవన నిర్మాణాలు
- మూడేళ్లు దాటిన ఇంకా పూర్తికాని పనులు

ప్రజాశక్తి-పెదన : అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా అధికారులు పనితీరు తయారైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఇచ్చినప్పటికీ వాటిని ఆచరణలు అమలు చేయడంలో అటు నాయకులు, ఇటు అధికారులు విఫలమవుతున్నా రన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు ఫలితంగా ఏళ్ల తరబడి శంకుస్థాపన చేసిన శిలాఫలకాలే దర్శనమిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని నందిగామ గ్రామ సచివాలయం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందుకు 40 లక్షలు అవుతుందని అంచనాలు వేసింది. ఇందు నిమిత్తం కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి 40 లక్షల వెచ్చించింది. అదే గ్రామంలోనే రైతు భరోసా కేంద్రానికి 21 లక్షల 80 వేలతో నిర్మించేందుకు కేంద్రం ఎన్ఆర్ఈజీఎస్ 90 శాతం నిధులుగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ పది శాతం కేటాయించింది.



ఈ శిలాఫలకానికి మూడేళ్లు దాటింది

అంతేకాకుండా వీటికి అనుకుని ఆరోగ్య ఉపకేంద్రం నిర్మించడానికి కూడా 17 లక్షలు50 వేలను నుంచి 50 శాతం ఎన్ఆర్ఈజీఎస్, మెడికల్ ఫండ్స్ నుంచి మరో 50 శాతం రాష్ట్రప్రభుత్వం కేటాయించింది. అంటే గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం ఆరోగ్య కేంద్రాలు లక్షల79.30 వేలు కేటాయించగా వీటిల్లో 69 లక్షల పైచిలుకు కేంద్ర ప్రభుత్వమే సమకూర్చింది. వీటిని నిర్మాణం చేపట్టేందుకు 2020 సెప్టెంబర్ లో శాసనసభ్యులు, ప్రస్తుత గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అంగరంగ వైభవంగా శంకుస్థాపన చేశారు. ఈ మూడు భవనాలకి కేంద్ర ప్రభుత్వమే 90 శాతం ఇద్దరు సమకూర్చిన కేవలం కూడా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే నేటికీ మూడు ఏళ్ళు దాటినప్పటికీ నేటికీ ఇంకా ఈ భవనాల నిర్మాణం పూర్తికాలేదు. దీంతో వీటిపై దృష్టి



పూర్తిగాని భవనాలు



సారించడంలో నాయకులు, అధికారులు పనితీరు అర్థం పడుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నత్త నడకన సాగుతున్న భవనాలపై ఈవోపీఆర్డి మద్దాల జయరామ్ వివరణ కోరగా ఇప్పటికే స్లాబులు కూడా వేసేమని త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రారంభం పూర్తి చేస్తామన్నారు.


నేడు 'స్పందన' రద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జనవరి 1వ తేదీ నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకొని కలెక్టరేట్లో సోమవారం జరగవలసిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఈ విషయం గమనించవలసిందిగా కలెక్టర్ కోరారు.

కొండాలమ్మను దర్శించుకున్న యాత్రికులు


ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి ని ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి సుమారు 10వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పాల పొంగళ్ళు సమర్పించి వారి వారి మొక్కుబడులను తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకునేందుకు ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి, దేవస్థాన కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు ఏర్పాటు పరిశీలించినట్లు తెలిపారు.

మాజీ సర్పంచ్ మృతికి నివాళి



ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని మానికొండ గ్రామ మాజీ సర్పంచ్, గన్నవరం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అయిన గోగినేని కృష్ణబాబు (80) అనారోగ్యంతో ఆదివారం తన స్వగృహంలో మృతిచెందారు. ఆయనకి ఒక కుమార్తె ఉన్నారు. ఆయన భౌతికకాయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ సతీష్, కాసర్నేని రాజా, గ్రామ పెద్దలు సందర్శించి నివాళులర్పించారు..

గుండెపోటుతో అంగన్వాడీ టీచర్ మృతి



ప్రజాశక్తి - గుడివాడ : గుండెపోటుతో అంగనవాడి టీచర్ మృతి చెందిన సంఘటన నందివాడ మండలంలో చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం నందివాడ మండలం పెద్ద లింగాల గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా కలగంటి వర కుమారి (52) పనిచేస్తూ ఉంది. ఈ క్రమంలో గత 20 రోజులుగా అంగన్వాడీలు నిరసన కార్యక్రమాలు జరుగుతున్న క్రమంలో తీవ్ర ఆలోచనకు గురై శనివారం అర్ధరాత్రి గుండెపోటు రావడంతో గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతూ వర కుమారి మరణించింది. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు, భర్త కర్రె వెంకటేశ్వరరావు ఉన్నారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గీత, వాణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

చీరలు పంపిణీ

ప్రజాశక్తి ఘంటసాల : తండ్రి జ్ఞాపకార్థం కుమారులు ఉదారతను చాటుకున్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామంలో నిరుపేదలైన వారికి దుస్తులను పంపిణీ చేస్తున్నారు. ఘంటసాల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, వైసీపీ నాయకులు కుంపటి శరత్ బాబు ఆయన తండ్రి నాగేశ్వరరావు జ్ఞాపకార్థం నూతన సంవత్సరం సందర్భంగా 60 మందికి ఆదివారం చీరలు పంపిణీ చేశారు. సర్పంచ్ కుంపటి సుశీల, ఆమె కుమారులు శరత్ బాబు, శ్యామ్ బాబు, శేఖర్ బాబుల చేతులమీదుగా చీరలను పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ గణపనేని వెంకటేశ్వరరావు, వలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సందర్శకుల సందడి

నాల్గోరోజు పుస్తక మహోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్‌ : విజయవాడ బుక్‌ ఫెస్టివల్‌ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌ కళాశాలలో ఏర్పాటుచేసిన పుస్తకాల పండుగలో నగర వాసులు పాల్గొని తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది నుండి నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌ కళాశాలలో పుస్తక మహోత్సవ్‌ను ఏర్పాటుచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న 34వ పుస్తక మహోత్సవ్‌లో ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో నగర వాసులతో పాటు చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు కూడా రావడంతో పుస్తక మహోత్సవ్‌ కళకళలాడింది.



వైవిరెడ్డి జీవితం ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న అందరికీ ఆదర్శప్రాయం

నాగార్జున సాగర్‌ ఏపీ రెసిడెన్షియల్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ స్వర్గీయ వైవి రెడ్డిగారి వ్యక్తిగత జీవితం, వృత్తిగత జీవితం రెండూ ఉపాధ్యాయవృత్తిలో ఉన్నవారందరికీ ఆదర్శప్రాయమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్యవేదిక నాగార్జున సాగర్‌ ఏపి రెసిడెన్షియల్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ స్వర్గీయ వైవి రెడ్డి స్మృతి సంచిక 'నిలువెత్తు పాఠం' పుస్తకాన్ని ఐఎఎస్‌ అధికారి మహ్మద్‌ ఇంతియాజ్‌ ఆవిష్కరించారు. ఈ పుస్తకానికి సంపాదకత్వం వహించిన పాత్రికేయులు వైవిరెడ్డి శిష్యుడు జూలూరు గౌరీశంకర్‌ మాట్లాడారు. లయోలా కళాశాల అధ్యాపకులు మొవ్వా శ్రీనివాసరెడ్డి, కుటుంబసభ్యులు బ్రిగేడియర్‌ వెంకటరెడ్డి తదితరులు మాట్లాడారు. వైవి.రెడ్డి భార్య శేషమాంబ సభలో పాల్గొన్నారు. సాహితీ పోషకులు గోళ్ళ నారాయణరావు సభకు అధ్యక్షత వహించారు.



మాట్లాడుతున్న ఇంతియాజ్‌

తెలుగు కథాలోకంలో కారా స్థానం సుస్థిరం: వక్తలు

తెలుగు సాహిత్యంలో నిజాయితీతో కూడిన రచయిత కాళీపట్నం రామారావు అని వక్తలు తెలిపారు. కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్యవేదికపై కాళీపట్నం రామారావు శతజయంతి సభ నిర్వహించారు. ఈ సభలో ప్రధానవక్తగా కాళీపట్నం రామారావు శిష్యుడు సన్నిహితుడు అట్టాడ అప్పలనాయుడు మాట్లాడారు. కారా మాస్టారి కథలు పాఠకులకు తమ చుట్టూ ఉన్న సమాజాన్ని లోతుగా అర్థం చేసుకునే శక్తిని కల్పిస్తాయన్నారు. సామాజిక, ఆర్థిక న్యాయాలకు సంబంధించిన మౌలిక సూత్రాలను తన కథల్లో అంతర్లీనంగా పొదగడం ఆయన గొప్పదనమన్నారు. జీవితంలో ప్రతి చిన్న అంశంలోనూ సూక్ష్మపరిశీలన నియమపాలన కారా మాస్టారికే సాధ్యమన్నారు. అందుకే అది ఆయన కథలలో ప్రతిఫలించాయన్నారు. కథా నిలయం స్థాపకులుగా కాళీపట్నం రామారావు తెలుగు సాహిత్యంలో సుస్థిర స్థానం సంపాదించారని సభకు అధ్యక్షత వహించిన అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ చెప్పారు. విశాలాంధ్ర పబ్లిషికేషన్స్‌ మేనేజరు మనోహర్‌ నాయుడు పాల్గొన్నారు.



నేడు పుస్తక ప్రియుల పాదయాత్ర

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్‌ : 34వ విజయవాడ పుస్తక మహోత్సవంలో ఐదవ రోజు సోమవారం 'పుస్తకప్రియుల పాదయాత్ర' నిర్వహిస్తారు. సిద్ధార్థ ఆర్ట్స్‌ కళాశాల వద్ద పాదయాత్రకు జస్టిస్‌ జాస్తి చలమేశ్వర్‌ పచ్చజెండా ఊపుతారు. సంపాదకులు వర్దెల్లి మురళి నాయకత్వం వహిస్తారు. పాదయాత్ర 5వ నంబరు రోడ్డు మీదుగా పుస్తకమహోత్సవ ప్రాంగణానికి చేరుకుంటుంది. అనంతరం పాదయాత్ర ముగింపు సభలో మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

మరో కుంతి కథా సంపుటం ఆవిష్కరణ

కేతు విశ్వనాథ రెడ్డి సాహిత్యవేదికపై డాక్టర్‌ వెన్నా వల్లభరావు రాసిన మరో కుంతి కథా సంపుటాన్ని ఐఎఎస్‌ అధికారి ఇంతియాజ్‌ ఆవిష్కరించారు. డాక్టర్‌ కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావు, సంపుటంలో ఉన్న కథల విశిష్టతను గుమ్మా సాంబశివరావు, పాటిబండ్ల రజని వివరిస్తూ అనువాదకుడి సామర్థ్యాన్ని ప్రశంసించారు. సంపుటంలోని సామాన్య మానవుల లోని విభిన్న కోణాలను హృద్యంగా చర్చించారని వారు వివరించారు. సాహితీ పోషకులు గోళ్ళ నారాయణరావు సభకు అధ్యక్షత వహించారు.



రామమోహన్‌రావు సేవలు ఆదర్శనీయం



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్‌ : రైల్వే ఉద్యోగిగా సుదీర్ఘ కాలం పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన బిట్రా రామమోహన్‌ రావు సేవలు ఆదర్శనీయమని వక్తలు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ మెకానికల్‌ ఇంజనీర్‌ కార్యాలయంలో బిట్రా (ఆఫీస్‌ సూపరింటెండెంట్‌) ఉద్యోగవిరమణ కార్యక్రమం ఆదివారం ఒక హోటల్‌లో నిర్వహించారు. బిట్రా రామమోహన్‌రావుకు పదవీ విరమణ కార్యక్రమాన్ని తోటి ఉద్యోగస్తులు హాజరై ఘనంగా ఆయనకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సీనియర్‌ డివిజనల్‌ మెకానికల్‌ ఇంజనీర్‌ రవి కిరణ్‌ మద్దాలి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉన్న పరిస్థితిని ఏమాత్రం దృష్టిలో ఉంచు కోకుండా లోపాన్ని అధిగమించి కార్యసాధనతో ముందుకెళ్లే వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డివిజన్‌ కు చెందిన అధికారులు చక్రధర్‌, ఉదయ్‌ భాస్కర్‌, సరస్వతి, సిబ్బంది పాల్గొని జ్ఞాపికను బహూకరించారు.

'పోటీ కార్మికులను అడ్డుకోండి'

ప్రజాశక్తి - అజిత్‌ సింగ్‌నగర్‌ : రాజీవ్‌నగర్‌ 63 డివిజన్‌లో పారిశుధ్య కార్మికుల సమావేశం ఆదివారం నిర్వహించారు. సిఐటియు సెంట్రల్‌ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ మున్సిపల్‌ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు ప్రభుత్వం, మున్సిపల్‌ అధికారులు నివాస ప్రాంతాల్లో పోటీ కార్మికులను పెట్టి చెత్త తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ చర్యలను మున్సిపల్‌ కార్మికులంతా ఐక్యంగా పోటీ కార్మికులను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘాల సెంట్రల్‌ సిటీ కన్వీనర్‌ బి.రమణ రావు, సి.ఐ.టి.యు నాయకులు బొంగు రాంబాబు, పి.సాంబిరెడ్డి మున్సిపల్‌ యూనియన్‌ నాయకులు లక్ష్మణ, ఎస్‌.సీత పాల్గొన్నారు.

దోబి ఘాట్‌ నిర్మాణం ప్రారంభం

జగ్గయ్యపేట : మండలంలోని కౌతవారి అగ్రహారం గ్రామ పంచాయతీ పరిధిలో పాలేరు ఒడ్డున దోబీఘాట్‌ నిర్మాణం ఆదివారం ప్రారంభించారు. ప్రభుత్వ విప్‌, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను కృషితో రాంకో సిమెంట్‌ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో ఈ నిర్మాణాన్ని చేపట్టారు. గ్రామ ప్రజలు, రజకులు బట్టలను ఉతుక్కోవడానికి పాలేరు ఒడ్డుకు వచ్చే ఆనవాయితీ ఉందని సర్పంచ్‌ ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. దీనితో సామినేనికి తెలియజేయగా ఆయన ఈ మేరకు గ్రామ పాలేరు ఒడ్డున మూడు ఘాట్లతో సుమారు నలభై ఖానాలతో నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్‌ ముల్లగిరి కుమారి, తాపి మేస్త్రి పరిమి రాములు పాల్గొన్నారు.

సావిత్రి బాయి జయంతిని నిర్వహించాలి

ప్రజాశక్తి - తిరువూరు : భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రి బాయిపూలే జయంతిని ప్రతి ఏటా జనవరి 3న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జరపాలని జనవిజ్ఞానవేదిక (జెవివి) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్‌.గంగాధర్‌ కోరారు. శనివారం రాత్రి తిరువూరులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జనవిజ్ఞానవేదిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి దేశంలో బాలికా విద్య కోసం విశేష కృషి చేశారని తెలిపారు. జనవరి 7న జరిగే జిల్లాస్థాయి చెకుముకి పరీక్షను విజయవంతం చేయాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.హరికృష్ణ, ప్రతినిధులు ఎం.రాంప్రదీప్‌, పి.శీనయ్య, డి.సుదర్శన్‌, ఎం.సుధాకర్‌, బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడకు చేరిన చైతన్య రథం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్‌ : ముదిరాజ్‌ మహాసభ ప్రచార చైతన్య రథం, కళా జాతాలు ఆదివారం సాయంత్రం నగరానికి చేరుకుంది. ముదిరాజులను చైతన్యపరచి రాజకీయ హక్కుల కోసం పోరాడేందుకుగాను ప్రకాశం జిల్లాలో ప్రారంభమైన చైతన్య రథం నగరానికి చేరుకుందని ముదిరాజ్‌ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు వర్ల నారాయణ ముదిరాజ్‌, ప్రధాన కార్యదర్శి వలిబోయిన రాజా తెలిపారు. డిసెంబరు 22న ఒంగోలులో ప్రారంభమైన ప్రచార రథం ప్రకాశం, గుంటూరు జిల్లాల మీదుగా విజయవాడ చేరుకుందని తెలిపారు. 20 లక్షలు పైగా ఉన్న ముదిరాజులను రాజకీయ పార్టీలు గుర్తించడం లేదన్నారు.

రంగవల్లులతో స్వాగతం

ప్రజాశక్తి - కంచికచర్ల : 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కంచికచర్లలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. 2023 చివరి రోజు ఆదివారం ఉదయం నుండి కంచికచర్ల లో వర్తక, వ్యాపార, వాణిజ్య సముదాయాలు వినియోగదారులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా వస్త్ర, రెడీ మేడ్‌, ఫ్యాన్సీ, రోల్డ్‌ గోల్డ్‌, షాపులు వినియోగదారులతో కిటకిటలాడాయి. అలాగే కేక్కు, బేకరీ, స్వీట్‌, పండ్ల వ్యాపారం గిరాకీ పెరిగింది. సాయంత్రం పూట కంచికచర్ల ప్రధాన రహదారుల వెంట బిర్యానీ పాయింట్‌లు ఏర్పాటు చేయగా అమ్మకాలు బాగా జరిగాయని వ్యాపారులు అన్నారు. బంధువులు, స్నేహితులు కలిసి పార్టీలు చేసుకున్నారు. రాత్రి సమయంలో యువకులు బైక్‌పై ప్రధాన వీధుల్లో కేరింతలు కొడుతూ సంబరాలు చేసుకున్నారు. ఇళ్ళ వద్ద మహిళలు 2023 కు స్వస్తి చెబుతూ, 2024 స్వాగతం పలికే విధంగా రంగు రంగుల రంగవల్లులతో ముగ్గులు వేశారు. రాత్రి 12 గంటలు కాగానే ఆకాశంలోకి రంగు రంగుల బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



ప్రజాశక్తి - విజయవాడ : ఎమ్మెల్యే మల్లాది విష్ణు నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 ఏడాది సెంట్రల్‌ నియోజకవర్గ చరిత్రలో అభివృద్ధి నామ సంవత్సరంగా మిగిలిపోతుందని రాష్ట్ర ప్లానింగ్‌ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ. 2.60 కోట్ల అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్‌ అవుతు శ్రీశైలజారెడ్డి, వైసీపీ కార్పొరేటర్లు ఇసరపు దేవి, ఉమ్మడి రమాదేవి, మోదుగుల తిరుపతమ్మతో కలిసి ఆదివారం ఆయన ప్రారంభోత్సవాలు నిర్వహించారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో రూ. 99.65 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్లతో పాటు రూ. 70 లక్షలతో నందమూరి నగర్‌, రూ. 34.07 లక్షలతో ఎలక్ట్రిసిటీ కాలనీ, రూ.19.97 లక్షలతో విశాలాంధ్ర కాలనీలో నిర్మించిన నూతన రహదారులను నేడు ప్రారంభించుకున్నట్లు తెలిపారు. వశిష్ట కాలనీలో రూ. 36.45 లక్షలతో బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు తోటవారి వీధిలో రూ. 17 లక్షలతో తాగునీటి పైప్‌ లైన్ల వ్యవస్థను మెరుగుపరచేందుకు భూమిపూజ నిర్వహించుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఈలు గురునాథం, సింధూర, కార్పొరేటర్‌ కొంగితల లక్ష్మీపతి, నాయకులు నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

11వ రోజుకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - విజయవాడ : తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం సమగ్ర శిక్షా కాంట్రాక్ట్‌, ఔట్‌ సోర్సింగ్‌ ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఆదివారానికి 11వ రోజుకు చేరింది. రెగ్యులర్‌ చెయ్యాలని, హెచ్‌ఆర్‌పాలసీ, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరుతూ ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉద్యోగుల సమ్మెకు సిఐటియు, ఇతర కార్మిక సంఘాలు, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతునిచ్చాయి. కార్యక్రమానుద్దేశించి ఫెడరేషన్‌ అధ్యక్ష, కార్యదర్శులు తానేటి విజయ సుగుణ కుమారి, లాహోరీ జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ తమన్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా కాంట్రాక్ట్‌ ఔట్‌ సోర్సింగ్‌ ఎంప్లాయీస్‌ ఫెడరేషన్‌ నాయకులు ఎన్‌ శివనాయక్‌, సుజాత, గోపి, ఎం బాబూరావు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి అందజేత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నియోజకవర్గం పోచంపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి సూర్యలక్ష్మి ఇటీవల కాలంలో మోకాళ్ళ ఆపరేషన్‌ చేయించుకోవడం జరిగింది. వారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్‌ఎఫ్‌) ద్వారా మంజూరైన 70 వేల రూపాయల చెక్కును లబ్ధిదారునికి రాష్ట్ర ప్రభుత్వవిప్‌, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను అందజేశారు.

రూ.50 వేలు వితరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వవిప్‌, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరంతరం జరిగేలా ఏర్పాటు చేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి రూ.50 వేలు వితరణ అందించారు. పసుపులేటి ప్రసాద్‌ ఈ వితరణ ఆదివారం అందజేశారు.

నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - అజిత్‌ సింగ్‌ నగర్‌ : నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్‌.బాబూరావు కేక్‌ కట్‌ చేశారు. ఆదివారం రాజీవ్‌నగర్‌ వడ్డెర కాలనీ, శాంతినగర్‌ కండ్రిక 63, 64 డివిజన్లలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిటీ కార్యదర్శి రమణరావు, సిఐటియు నగర ప్రెసిడెంట్‌ దుర్గారావు, సిఐటియు నాయకులు సిహెచ్‌.శ్రీను, బొంగు రాంబాబు, బొంగు అమ్ములు, శ్రీను, ప్రజాసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కేక్‌ కట్‌ చేస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్‌.బాబూరావు